ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 29 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 69 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం ఉండదు : సీఎం రేవంత్ రెడ్డి



• 2లో

# మా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్‌లుండవ్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఢిల్లీ : అధికారం మారిన తర్వాత జరిగిన బదిలీల్లో కొన్ని వస్తువులు మాయమయ్యాయన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకు ఎవరు బాధ్యులో తేల్చే క్రమంలో ఫోన్ ట్యాపింగ్ అంశం బయటకు వచ్చిందని పేర్కొన్నారు. జాతీ వ్యతిరేక శక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేయవచ్చునని స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో నేడు మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ విచారణలో తమ ప్రమేయం లేదని వెల్లడించారు. తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ జరపదని హామీ ఇచ్చారు. అన్నింటికి సీబీఐ విచారణను అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వారి హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐ విచారణను ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు.

**రాష్ట్ర గీత స్వరకల్పన అందెశ్రీకి అప్పగించాం**

తెలంగాణ రాష్ట్ర గీతానికి స్వరకల్పన బాధ్యతను అందెశ్రీకి అప్పగించినట్లు చెప్పారు. ఎవరితో సంగీతం సమకూర్చుకుంటారనేది ఆయన ఇష్టమన్నారు. రాష్ట్ర చిహ్నంలో రాచరిక పోకడలు ఉండకూడదని అభిప్రాయపడ్డారు. అందుకే రాచరికం ఆనవాళ్లు లేకుండా తెలంగాణ అధికారిక చిహ్నం ఉంటుందన్నారు. సమ్మక్క, సారక్క, నాగోబా జాతర స్ఫూర్తి ప్రతీకలకు అద్దం పట్టేలా ఈ చిహ్నం ఉంటుందన్నారు. విద్యుత్ కోతలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధాం ఇస్తూ, తెలంగాణలో విద్యుత్ కోతలు లేవని అన్నారు.. విద్యుత్ వినియోగం పెరిగినా లోటు లేకుండా ఇస్తున్నట్లు చెప్పారు.



# గ్రానైట్ క్వారీ కూలి 27 మంది మృతి

క్వారీలో చిక్కిన మరికొందరు

మిజోరాంలో 'రీమల్' బీభత్సం భారీ వర్షాలకు పలుచోట్ల

కూలిన కొండ చరియలు ఎన్‌హెచ్ 6పై రాకపోకలకు

అంతరాయం లాంగ్ నదికి వరదలు

• 2లో



# ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమే

## మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్, మే 28 (అక్షరం న్యూస్):**

అదిలాబాద్‌లో రైతుపై లాఠీచార్జి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతన్నల పైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి సూచించారు.

**అయిదు నెలల పాలనలోనే సంక్షోభంలో రైతాంగం**

రైతన్నల పైన లాఠీచార్జ్ చేసిన అధికారుల పైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం దాడులు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అని అన్నారు. ఇది రైతన్నలపైన

మిగతా 2లో..



# డ్యాములు, బరాజ్‌ల భద్రతపై ఫోకస్

మరమ్మతు పనులపైనా ఇరిగేషన్‌శాఖ దృష్టి

రాష్ట్రంలో 25 డ్యాములకే సేఫ్టీ ఇన్వెస్టిగేషన్స్

65 లిఫ్ట్ మరమ్మతులు తప్పనిసరి

ఎస్‌డీఎస్ ఓఅండ్ఎం అధికారుల సమావేశం

**హైదరాబాద్, మే 28 (అక్షరం న్యూస్):**

రాష్ట్రంలోని డ్యాములు, బరాజ్ భద్రతపై ఇరిగేషన్‌శాఖ అధికారులు దృష్టిసారించారు. మంగళవారం జలసౌధలో స్టేట్ ఆర్గనైజేషన్(ఎస్‌డీఎస్ ఆపరేషన్స్ విభాగాల అధికారులు సమావేశమై రాష్ట్రంలోని అన్ని డ్యాములపై సమీక్ష నిర్వహించారు. గత ఏడాది ఎస్ ఓఅండ్ఎం విభాగాల మినిట్స్ చర్చించారు. డ్యామ్ చట్టం ప్రకారం డ్యాములు, బరాజ్ భద్రతను చేపట్టాలని నిర్ణయించారు.

మిగతా 2లో..



## మూడు రోజుల కస్టడీకి ఏసీపీ ఉమామహేశ్వరరావు



• 2లో

## సోనియాతో రేవంత్ భేటీ..

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు వస్తానని హామీ



• 2లో

# నాంపల్లి కోర్టుకు బాంబ్ కాల్ ..

**హైదరాబాద్, మే 28 (అక్షరం న్యూస్):**

బాంబు బెదిరింపు కాల్స్ హైదరాబాద్ నగరంలో కలకలం సృష్టించాయి. మధ్యాహ్నం ప్రజాభవన్‌లో బాంబు పెట్టినట్లుగా పోలీసులకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి చెప్పాడు. దాంతో అప్రమత్తమైన ప్రజాభవన్‌కు చేరుకొని విస్తృత సోదాలు నిర్వహించారు. సోదాల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు ఏవీ కనిపించలేదు. దాంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఫేక్ కాల్‌పై పోలీసులు దృష్టి సారించి నిందితుడి కోసం ఆరా తీస్తుండగా నాంపల్లి కోర్టుకు సైతం బెదిరింపు కాల్ వచ్చింది. నాంపల్లి కోర్టులో బాంబు పెట్టామని.. కొద్దిసేపట్లోనే పేల్చివేయనున్నట్లు అగతంకుడు పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు. ఆ తర్వాత పోలీసులు వెంటనే కోర్టు ప్రాంగణానికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. ఇది కూడా ఫేక్ కాల్‌గా గుర్తించారు. పోలీసులు ఫేక్ కాల్‌గా నిర్ధారించారు. ప్రస్తుతం ఫోన్ చేసిన గుర్తు తెలియని వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నారు..




# జొన్న రైతులకు శుభవార్త

మార్క్ ఫెడ్ ధర పెంపు



• 2లో

# డ్యాములు, బరాజ్‌ల భద్రతపై ఫోకస్

ఈ సమావేశానికి ఈఎన్ అనిల్ ఈఎన్ నాగేందర్ సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన ఇంజినీరింగ్ కూడా హాజరయ్యారు.

చాలా వరకు పెండింగ్..

రాష్ట్రంలోని మీడియం, మేజర్ 174 ఉండగా వాటిలో కేవలం 25 డ్యాములకే సేఫ్టీకి సంబంధించిన ఇన్వెస్టిగేషన్స్ మిగతా వాటికి చేయాల్సిన అవసరం ఉంది. ఆయా డ్యాములన్నింటికీ డ్యామ్ ఎమర్జెన్సీ యాక్షన్ డిజైన్ ఇన్వెస్టిగేషన్స్ నిర్ణయించారు. డ్యాముల పటిష్టతను తెలుసుకునేందుకు చేసే డ్యామ్ వాటర్ చెందిన అధికారులతో చేయించనున్నట్టు తెలిసింది. ఆ సంస్థ నుంచి 20 నుంచి 25 మంది వరకు సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ ఇప్పించి బ్రేకింగ్ పాటు ఎమర్జెన్సీ యాక్షన్ సిద్ధం చేయించాలని నిర్ణయించారు. ఇటు డిజైన్ సెంట్రల్ చేయించాలని నిర్ణయించారు.

దానికి సంబంధించి పలు మోడల్స్ పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఆయా డ్యాముల పరిధిలో వస్తున్న ఫ్లడ్ గత 40 ఏండ్లలో వచ్చిన వరద ఎంత.. ఆ డ్యాములను ఎంత ఫ్లడ్ కట్టారు వంటి వాటిని తేల్చనున్నారు. మరోవైపు కామన్ మహారాష్ట్ర, కర్ణాటక అధికారులతోనూ సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. నారాయణపూర్ సమావేశంలో పాల్గొనగా.. ఆయన నారాయణపూర్ ఇన్వెస్టిగేషన్స్ చెప్పినట్టు తెలిసింది.ఆల్మట్టి ప్రాజెక్టు గురించి అడగ్గా.. తనకు తెలియదని చెప్పినట్టు సమాచారం.

లిఫ్ట్ రిపేర్లు..

రాష్ట్రంలోని చిన్న,మధ్య తరహా లిఫ్ట్ రిపేర్లపై ఓఅండ్ఎం సమావేశంలో చర్చించారు. దాదాపు 65 లిఫ్ట్ చిన్న, మధ్యస్థ రిపేర్లు చేయించాల్సిన అవసరం ఉందని మీటింగ్ అధికారులు చెప్పినట్టు తెలిసింది. కల్వకుర్తి సహా పలు ఎత్తిపోతల పథకాలకు రిపేర్లు అవసరమని స్పష్టం చేసినట్టు అధికారులు చెబుతున్నారు. మొత్తంగా రూ. కోటి వరకు, ఆ లోపు ఉన్న పనులనే ఓఅండ్ఎం ద్వారా చేయించనున్నట్టు అధికారులు చెప్తున్నారు. రూ.కోటికిపైన ఖర్చయ్యే మరమ్మతు పనులను నేరుగా ప్రభుత్వానికే నివేదించనున్నట్టు తెలిపారు.

# ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమే

ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయ రంగం, రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే అన్నారు.

సాగునీరు నుంచి విత్తనాల వరకు ఇవ్వలేని ప్రభుత్వం..

రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజా పాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే మార్పా అని కేటీఆర్ ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా అందుకున్నదని తెలిపారు. కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు.

వ్యవసాయ అధికారులతో సమీక్షకు డిమాండ్ ..

రేవంత్ ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యలపైన దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నల పైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని, అవసరమైతే పార్టీ తరఫున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# గ్రానైట్ క్వారీ కూలి 27 మంది మృతి

ఐజ్వాల్, మే 28: రీమల్ తుపానుతో మిజోరం రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ రాష్ట్రంలోని ఐజ్వాల్ జిల్లాలో మంగళవారం ఉదయం గ్రానైట్ క్వారీ కూలి 17 మంది మృతి చెందారు. మరికొందరు గల్లంతయ్యారు. అలాగే రాష్ట్రంలో వేర్వేరు చోట్ల కొండచరియలు ఇళ్లపై కూలి 10 మంది మృతి చెందగా పలువురు గల్లంతయ్యారు. గ్రానైట్ క్వారీ నుంచి 17 మృతదేహాలను వెలికితీసినట్లు మిజోరం డీజీపీ అనిల్ శుక్లా తెలిపారు. మరో 6, 7 మంది అందులో చిక్కుకున్నట్లు భావిస్తున్నామన్నారు. భారీ వర్షాలతో సహాయక చర్యలకు అంతరాయం కలుగుతోందని, రాష్ట్రంలో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని, పలువురు గల్లంతయ్యారని ఆయన చెప్పారు. కాగా గ్రానైట్ క్వారీ ఘటనలో మృతి చెందిన వారిలో నాలుగేళ్ల బాలుడు, 6 ఏళ్ల బాలిక కూడా ఉన్నా రు. ఇద్దరిని రక్షించినట్లు పోలీసులు తెలిపారు. ఐజ్వాల్ జిల్లాలోని చాన్‌పుయ్ ప్రాంతంలో కొండచరియ ఇంటిపై కూలడంతో ఒకే కుటుంబంలోని 8 మంది కనిపించకుండాపోయారు. ఆరో నెంబరు, 54వ నెంబరు జాతీయ రహదారులపైనా కొండచరియలు కూలడంతో మిజోరం రాజధాని ఐజ్వాల్‌కి మిగిలిన దేశంతో రోజంతా సంబంధాలు తెగిపో గా సాయంత్రానికి ట్రాఫిక్‌ని పునరుద్ధరించారు.

పలు రాష్ట్ర రహదారులపైనా కొండచరియలు కూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 150 ఇళ్లు దెబ్బతిన్నాయి. 50కి పైగా ఇళ్లు నీట మునిగాయి. భారీ వర్షాలతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిని సమీక్షించేందుకు మిజోరం సీఎం లాల్‌ధుమా అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. క్వారీలో మృతి చెందిన వారికిరూ. 4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. వర్షాల కారణంగా రాష్ట్రంలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అత్యవసర సేవలందించే శాఖల ఉద్యోగులు తప్ప మిగిలిన విభాగాల వారుఇంటి వద్ద నుంచే పనిచేసుకోవచ్చని ప్రకటించారు. కాగా ఐజ్వాల్‌కు 21 కిలోమీటర్ల దూరంలో టిలాంగ్ నది వరదలతో ముంచెత్తుతుండడంతో ఓ గ్రామంలోని 50కి పైగా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఐజ్వాల్ పట్టణంలో శ్మశానాలపై కొండ చరియలు కూలి 150 సమాధులు దెబ్బతిన్నాయి.

# కమీషన్లు కుదిరితే.. త్వరలో కొత్త బ్రాండ్లు

**జూన్ 8 తర్వాత మరిన్ని కొత్త మద్యం రకాలు వచ్చే అవకాశం**

**కొత్త కంపెనీలు, ప్రభుత్వం మధ్య జోరుగా లాబీయింగ్**

**10 నుంచి 20 శాతం కమీషన్‌కు కొత్త కంపెనీలు సై**

**అధికార పార్టీ ముఖ్యనేత తమ్ముడిదే కీలక పాత్ర**

హైదరాబాద్, మే 28: తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చేనెలలో మరిన్ని కొత్త మద్యం బ్రాండ్‌లు అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తున్నది. వచ్చే నెల 8వ తేదీ తరువాత కొత్త బ్రాండ్లు వచ్చే అవకాశమున్నదని మద్యం వ్యాపారవర్గాలు చెప్తున్నారు. ఇటీవల 'సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ కంపెనీ తెలంగాణలో అడుగుపెట్టగా.. అదేబాటలో మరికొన్ని కంపెనీలు రాష్ట్రానికి క్యూ కట్టనున్నట్టు తెలిసింది. రెండు నెలలుగా రాష్ట్రంలో కొన్ని నిర్ణీత బ్రాండ్లకు సంబంధించిన బీర్లు, ఇతర మద్యం రకాలు దొరకడంలేదు. మద్యం ప్రియులు కోరుకొనే ప్రముఖ బ్రాండ్లకు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఇండెంట్‌ను పెట్టలేకపోతున్నది.




ఉదాహరణకు 15 కార్టన్లను సప్లయ్ చేయాల్సిన చోట.. రేషన్ పద్ధతి విధించి 3 నుంచి 5 కార్టన్ల వరకే మద్యం షాపులకు అందిస్తున్నారు. తయారీ కంపెనీల వద్ద కావాల్సినంత స్టాక్ ఉన్నప్పటికీ రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ ఇండెంట్ పెట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని మద్యం అమ్మకందారులు ఆరోపిస్తున్నారు. డిమాండ్ బ్రాండ్ల వినియోగాన్ని ఓ క్రమపద్ధతిలో తగ్గించనున్నారని జోరుగా ప్రచారం జరుగుతున్నది. పాత బ్రాండ్లకు పాతరేస్తారేమోనని చర్చ జరుగుతున్నది. కొత్త మద్యాన్ని అలవాటు చేసుకోవడానికి ఎంత సమయం పడుతుంది? ఎంతమేరకు అవి ప్రజల్లోకి వెళ్తాయనే సందేహం వ్యాపారవర్గాల్లో నెలకొన్నది.

10 నుంచి 20 శాతం కమీషన్?

కొన్ని కొత్త మద్యం కంపెనీలు తెలంగాణలో తమ బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు అనుమతించాలని దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. ఇందుకోసం తమ ప్రతినిధుల ద్వారా ప్రభుత్వ పెద్దలతో లాబీయింగ్ చేస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలో కంపెనీల నుంచి భారీగా కమీషన్ డిమాండ్ చేస్తున్నట్టు తెలిసింది. ఒక్కో బాటిల్‌పై 10 నుంచి 20 శాతం వరకు కమీషన్ డిమాండ్ చేస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. ఇప్పుడున్న మార్కెట్ ధరతో పోలిస్తే కంపెనీలకు ఒక్కో బాటిల్ తయారీకి ఆ 10 నుంచి 20 శాతం ఖర్చే అవుతుండటంతో కమీషన్ చెల్లించేందుకు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు చెప్తున్నారు.

ఇవన్నీ సక్రమంగా జరిగితే జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో కొత్త బ్రాండ్లు మార్కెట్లోకి విడుదలయ్యే అవకాశమున్నది. అయితే ఈ వ్యవహారమంతటిలో అధికార పార్టీకి చెందిన ఓ ముఖ్యనేత తమ్ముడు కీలకపాత్ర పోషిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. మొత్తం అతని కనుసన్నల్లోనే నడుస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు, అనుమతుల ప్రక్రియ అంతా పారదర్శకంగానే ఉన్నా.. ఆ కమీషన్‌ను డీల్ చేసేది మాత్రం ఆ తమ్ముడేనని మద్యం వ్యాపారులు చెబుతున్నారు.


కల్తీ మద్యం వస్తుందేమోనని భయం..


తెలంగాణలో వచ్చే కొత్త బ్రాండ్ల మద్యం ప్రజలకు ఏ మేరకు అలవాటువుతుందనే సంశయం మద్యం వ్యాపారవర్గాల్లో నెలకొంది. కొత్త బ్రాండ్ పేరుతో కల్తీ మద్యం వస్తుందేమోనన్న ఆందోళన అటు మద్యం ప్రియుల్లోనూ వ్యక్తమవుతున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా నాణ్యమైన మద్యాన్ని విక్రయించిందని వినియోగదారులు చెప్తున్నారు. ఏదైనా బ్రాండ్ మీద వ్యతిరేకత వస్తే.. దానిని మద్యం ప్రియుల్లోకి ఎలా తీసుకెళ్లాలో అనే ప్రణాళికలు సైతం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. కొత్త కంపెనీలు, కొత్త బ్రాండ్లు వస్తే తమకు కూడా కమీషన్ వచ్చే అవకాశం ఉండటంతో కొందరు ప్రభుత్వ పెద్దలే కావాలని మద్యం కృత్రిమ కొరతకు సహకరిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. కొత్త కంపెనీలను బూచిగా చూపించి పాత కంపెనీలను కూడా దారిలోకి తెచ్చుకునే ప్రయత్నం జరుగుతున్నట్టు వ్యాపారవర్గాల్లో ప్రచారం జరుగుతున్నది.

# చిహ్నాలను తొలగిస్తే ప్రజా ఉద్యమమే

హైదరాబాద్, మే 28 : రాష్ట్ర అధికార చిహ్నం నుంచి వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలైన కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. రాజకీయ ఆనవాళ్లను తొలగించాలన్న కక్షతో రాష్ట్ర అధికారిక చిహ్నాన్ని చెరిపేస్తే సహించబోమని స్పష్టంచేశారు. పౌరుషానికి ప్రతీకైన ఓరుగల్లు సాక్షిగా సంకుచిత నిర్ణయాలపై సమరశంఖం పూరిస్తామని, యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై కేటీఆర్ మంగళవారం ఎక్స్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. వాటిని తొలగించడం అంటే తెలంగాణ చరిత్రను చేరిపేయడమేనని పేర్కొన్నారు. సీఎంది మూర?పు ఆలోచన అని, రెండునాలల వైఖరి అని మండిపడ్డారు.

రాష్ట్ర పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలాగా మారిందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పలు ప్రశ్నలు సంధించారు. 'మీకు కాకతీయ కళాతోరణంపై ఎందుకంత కోపం? చార్మినార్ చిహ్నం అంటే మీకెందుకంత చిరాకు?' అని ప్రశ్నించారు. అవి రాచరికపు గుర్తులు కావని, వెయ్యేండ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలని స్పష్టంచేశారు. వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలని తెలిపారు. 'జయ జయహే తెలంగాణ' గీతంలో ఏమున్నదో తెలుసా? అని ప్రశ్నించారు. కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప, గోలొండ నవాబుల గొప్ప వెలుగే.. చార్మినార్ అని, అధికారిక గీతంలో కీర్తించి, అధికారిక చిహ్నంలో మాత్రం అవమానిస్తారా? అని నిలదీశారు. చార్మినార్ అంటే.. ఒక కట్టడం కాదని, విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్‌కు ఐకాన్ అని గుర్తుచేశారు.





కాకతీయ కళాతోరణం అంటే.. ఒక నిర్మాణం కాదని, సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకమని పేర్కొన్నారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి వీటిని తొలగించడం అంటే తెలంగాణ చరిత్రను చెరిపేయడమేనని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమేనని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక రాష్ట్ర అధికారిక చిహ్నంలోనూ రాచరికరపు గుర్తులు ఉన్నాయని, మరి వాటిని కూడా తొలగిస్తారా? అని ప్రశ్నించారు. భారత జాతీయ చిహ్నంలోనూ అశోకుడి స్థూపం నుంచి స్వీకరించిన మూడు సింహాలు ఉన్నాయని, జాతీయ పతాకంలోనూ దశాబ్దాలుగా ధర్మచక్రం ఉన్నదని, వాటి సంగతేమిటో చెప్పండని నిలదీశారు.

కాకతీయుల కాలంలో నిర్మించిన చెరువులనూ పూడ్చేస్తారా? ఒకప్పుడు రాచరికానికి చిహ్నంగా ఉన్న అసెంబ్లీని కూల్చేస్తారా? అంటూ సందేహం వ్యక్తంచేశారు. ఇవాళ తెలంగాణ గుర్తులు మారుస్తామంటున్నారని, రేపు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సరిహద్దులూ చెరిపేస్తారా? అని ప్రశ్నించారు. గత పదేండ్లుగా ప్రభుత్వ అధికారిక చిహ్నంపై యావత్ తెలంగాణ సమాజం ఆమోద ముద్ర ఉన్నదని, సబ్బండ వర్ణాల మనసు గెలుచుకున్న సంతకమూ ఉన్నదని పేర్కొన్నారు.

# జొన్న రైతులకు శుభవార్త

మెదక్ జిల్లాలో ప్రతి ఎకరాకు 8 క్వింటాల్ల జొన్నలను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయటం వల్ల రైతులను మిగతా పంటను ఎవరికి అమ్ముకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. రైతుల కష్టాలు తెలుసుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ%ొ% రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యదర్శికి లేఖ రాశారు. మెదక్ జిల్లాలోని జొన్న రైతుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకుని ఎకరాకు 8 క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహ రాసిన లేఖకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వ కార్యదర్శి తక్షణం స్పందించారు. మెదక్ జిల్లాలో ప్రతి ఎకరాకు 8 క్వింటాళ్ల నుండి 12 క్వింటాళ్ల వరకు పెంచుతూ జొన్నలను కొనుగోలు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల మెదక్ జిల్లాలో జొన్న రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## మూడు రోజుల కస్టడీకి ఏసీపీ ఉమామహేశ్వరరావు

**హైదరాబాద్, మే 28 (అక్షరం న్యూస్):**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సిటీ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ఏసీపీ ఉమామహేశ్వరరావు అరెస్ట్ అయ్యారు. కాగా, ఈ కేసులో మూడు రోజుల పాటు కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. అధికారులు అతడిని 3 రోజుల పాటు కస్టడీలోకి తీసుకోనున్నారు. ప్రస్తుతం చంచల్ గూడ జైలులో ఉన్న ఉమా మహేశ్వరరావు, మరికొందరు అవినీతి అధికారులతో కలిసి అక్రమాస్తుల పేర్లు, పూర్తి వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.

ఉమామహేశ్వర్‌రావు టీమ్ సీసీఎస్‌లో హై ప్రొఫైల్ కేసులను మాత్రమే టార్గెట్ చేసిందని, ఉమామహేశ్వర్‌రావు పలు కేసుల్లో సెటిల్‌మెంట్లు చేసేందుకు ప్రయత్నించారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఉమామహేశ్వర్ రావు అవినీతిలో కొందరు పోలీసు అధికారుల హస్తం ఉన్నట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించినట్లు సమాచారం.

## రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం ఉండదు : సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ : రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం ఉండదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమ్మక్క – సారక్క, నాగోబా జాతర స్ఫూర్తికి అద్దం పట్టేలా చిహ్నం ఉంటుందన్నారు. పోరాటాలు, త్యాగాలకు ప్రతిబింబంగా అధికారిక చిహ్నం ఉంటుందని సీఎం పేర్కొన్నారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ గేయానికి సంగీతం సమకూర్చడం సహా మొత్తం వ్యవహారాన్ని అందెశ్రీకే అప్పగించాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. అందెశ్రీనే కీరవాణిని ఎంపిక చేశారు. కీరవాణి వ్యవహారంతో నాకు సంబంధం లేదు. ఎవరితో సంగీతం చేయించువాలనేది అందెశ్రీ నిర్ణయానికే వదిలేశాను అని పేర్కొన్నారు.

## సోనియాతో రేవంత్ భేటి..

**హైదరాబాద్, మే 28 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అవుతోన్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న దశాబ్ది ఉత్సవాలకు రావాలని సోనియాగాంధీని ఆయన కోరారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ప్రత్యేకంగా సోనియా గాంధీతో భేటీ అయ్యారు. సోనియాతో భేటీ ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆమెను చీఫ్ గెస్ట్ గా పిలవాలని ఇప్పటికే తెలంగాణ కేబినెట్ తీర్మానించిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరు కావడంపై సోనియా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను ఈ వేడుకలకు ఆహ్వానిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఆర్టీఏపై ఏసీబీ పంజా

**రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో దాడులు**

**ఆఫీసులు, చెక్‌పోస్టుల్లో తనిఖీలు**

**ఏసీబీ అదుపులో ఆర్టీఏ ఏజెంట్లు**

**రూ.2.7లక్షల నగదు, పత్రాలు సీజ్**

హైదరాబాద్, మే 28: రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాలు, చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు చేపట్టింది. రవాణాశాఖపై ప్రభుత్వానికి వరుస ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ ఏసీబీ దాడులు జరిగినట్టు సమాచారం. అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద నిత్యం వేలాది వాహనాల నుంచి లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఆర్టీఏ కార్యాలయాల్లో ఆర్టీఏ బ్రోకర్లు హవా కొనసాగిస్తున్నారని, సామాన్యులు లంచం ఇవ్వనిదే పని కావడం లేదని ఫిర్యాదు అందాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారీ ఎత్తున ఆర్టీఏ అధికారుల బదిలీలు జరిగాయని, ఈ బదిలీల్లో పెద్ద ఎత్తున పైరవీలు జరిగాయని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఏకకాలంలో ఉమ్మడి పది జిల్లాల పరిధిలోని చెక్‌పోస్టులలో తనిఖీలు చేపట్టారు.

ఖమ్మం జిల్లా అశ్వారావుపేట మండలంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు రవాణా చెక్‌పోస్ట్‌పై ఏసీబీ అధికారులు మంగళవారం దాడి చేసి, ఏడుగురు ప్రైవేట్ వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.35 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అక్కడ విధుల్లో ఉన్న ఎంవీఐపై కేసు నమోదు చేశారు.మరోవైపు ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం భోరాజ్ చెక్‌పోస్ట్ దగ్గర లెక్కల్లో లేని రూ. 11 వేల నగదును ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మణికొండ కార్యాలయంలో 25 మంది అధికారులతో సోదాలు చేపట్టారు. డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో బండ్లగూడ కార్యాలయంలో సోదాలు చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకుని, పలు ఫైల్స్‌తో పాటు డబ్బులు గుర్తించారు.

మహబూబాబాద్ ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ నిర్వహించిన తనిఖీల్లో ఆరుగురు ఏజెంట్లు, రవాణాశాఖ అధికారి గౌస్‌పాషా డ్రైవర్ సుబ్బారావును అదుపులోకి తీసుకున్నారు. ఏజెంట్ల నుంచి రూ.45,100నగదు, డ్రైవర్ నుంచి రూ.16,500నగదు, నూతన లైసెన్సులు,రెన్యూవల్స్, ఫిట్ సంబంధించిన కాగితాలను స్వాధీనం చేసుకున్నారు. పాలమూరు ఆర్టీఏ కార్యాలయంలోనూ తనిఖీలు జరిగాయి. మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో అధికారులు రికార్డులను పరిశీలించారు. ఇద్దరు ప్రైవేట్ ఏజెంట్లను, కారు అద్దెకు పెట్టి టెస్ట్ డ్రైవింగ్‌కు డబ్బులు వసూలు చేస్తున్న మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

సిద్దిపేట ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ సోదాలు రాత్రంతా కొనసాగాయి. డీఎస్పీ రేంజ్ అధికారితో పాటు సుమారు 15 మంది అధికారులతో కూడిన బృందం ఈ దాడుల్లో పాల్గొన్నారు. కార్యాలయంలోని కంప్యూటర్లను, రిజిస్టర్ కీలక ఫైల్స్ పరిశీలించారు. రవాణా శాఖ కార్యాలయ సమీపంలో ఉన్న ఏజెంట్లు వారి కార్యాలయాలను మూసివేశారు. నిజామాబాద్ జిల్లా సాలూర ఆర్టీఏ చెక్‌పోస్టుపై ఏసీబీ అధికారులు దాడి చేసి, కంప్యూటర్ ఆపరేటర్ వద్ద రూ.13,500 నగదును సీజ్ చేశారు.

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సీఐ కృష్ణకుమార్ ఆధ్వర్యంలో బృందం దాడులు చేపట్టింది. వినియోగదారుల నుంచి ఏజెంట్లు అధిక నగదు తీసుకుని 'సీ' 'డీ' లాంటి కోడింగ్‌లు స్లాట్ పత్రాలపై ఇచ్చినట్టు గుర్తించామని తెలిపారు. నల్లగొండ ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ జగదీశ్‌చంద్ర ఆధ్వర్యంలో దాడులు చేసి ఆరుగురు ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.12,500 నగదు, 50 నుంచి 60 లైసెన్స్‌లకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా జరిపిన ఏసీబీ దాడుల్లో మొత్తం రూ.2.70 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఈ దాడుల్లో 15 టీమ్‌లు పాల్గొన్నాయని, కేసులు నమోదు చేసిన నివేదికను ప్రభుత్వానికి అందజేసినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

# మజ్జిగ వితరణ అభినందనీయం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మే 28 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ 3000 మందికి పైగా సరిపడా మజ్జిగను వితరణచేశారు

# కోవాసి జ్యోతి చందును అభినందించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జెన్



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం / మే 28/ అక్షరం న్యూస్ :**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి వరకు చదివి పదవ తరగతి ఫలితాలలో కోవాసి జ్యోతి చందు అత్యుత్తమ 10 జిపిఏ సాధించి తోటి విద్యార్థినిలకు విద్య పట్ల మక్కువ కలిగించి వారిలో స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకు రాలిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జెన్ అన్నారు. మంగళవారం నాడు తన చాంబర్లో అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన కోవాసి జ్యోతి చందు భీముని గూడెం ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి 10 జీపీఏ అత్యుత్తమ ర్యాంకు సాధించి పాఠశాలకు మరియు వారి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావడం చాలా సంతోషమని ఈ విద్యార్థినిని ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థినిలు కూడా అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని కోరుతూ 10 జీపీఏ సాధించిన కోవాసి జ్యోతి చందు కు ప్రోత్సాహక బహుమతి అందించి పాఠశాల హెచ్ఎం కు మరియు విద్యార్థినికి అభినందిస్తూ పదవ తరగతి పూర్తికాగానే చదువు మాని వేయ వద్దని పై చదువులు చదివి అత్యుత్తమ ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగం లో స్థిరపడాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భీముని గూడెం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పది ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

## ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మే 28 /అక్షరం న్యూస్ :**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోగల పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరం ద్వారా ఇచ్చే శిక్షణలో ప్రతి విద్యార్థి పాల్గొనేలా చేసి, ప్రతి యొక్క విద్యార్థుల పైన ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి ఒక్కరు పాస్ అయ్యే విధంగా కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా పదో తరగతి లేదా ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఐటిడిఏ ద్వారా కంప్యూటర్, సెల్ఫోన్ రిపేరింగ్, ఎలక్ట్రీషియన్, ఫోటోగ్రఫీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, హొటల్ మేనేజ్మెంట్ మరియు ఇతర నైపుణ్య శిక్షణలో ఐటిడిఏ పరిధిలో గల యువ శిక్షణ కేంద్రాలలో కల్పించడం జరుగుతుందని, అందుకు ఆసక్తి గల గిరిజన విద్యార్థులు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో గల భవిత సెల్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరుతూ, ఇతర వివరాల కొరకు 8143840 906, 6302608905 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు.

# మండల ప్రజా పరిషత్ లో ముందస్తు వరద సహాయక చర్యల గురించి సలహాలు సూచనలు ఇస్తున్న గుండాల ఎంపీటీసీ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 28/ అక్షరం న్యూస్ : అల్లూరి జిల్లా ఎటపాక మండలం, ఈరోజు మండల ప్రజా పరిషత్ లో సాధారణ సర్వసభ్య సమావేశాలకు హాజరైన సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులుఅందరూ ముందుగా ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ, అకాల మరణాన్ని చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, సభలో ఉన్న వారంతా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం , గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల నుంచి వరదలు వచ్చే అవకాశం ఉన్నందున, వరద సహాయక చర్యల గురించి, మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా, వరద సహాయక ముందస్తు చర్యలలో భాగంగా, ఈ సంవత్సరం జూన్ లో సాధారణ వర్షపాతం కంటే, ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వారు తెలపడం జరిగింది. కావున మన ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి వరద ముందస్తు సహాయక చర్యలను చేపట్టి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చి, పునరావస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అందుకు అవసరమైనటువంటి బోట్లను కచ్చితంగా వరదలు ప్రారంభానికి ముందే సిద్ధం చేయాలని సూచించారు. వరదలు ప్రారంభం నుంచి చివరి వరకు కూడా మెడికల్ సిబ్బందిని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించడం జరిగింది. వరదల సమయంలో గ్రామాలలోని ప్రతి వీధిలో కూడా బ్లీచింగ్ చల్లించే విధంగా గ్రామపంచాయతీ అధికారులను చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అంతేకాకుండా రేషన్ కు సంబంధించిన నిత్యవసర సరుకులను, జూన్ జూలై ఆగస్టు మూడు నెలలకు ముందుగానే ఇవ్వాలని సూచించారు. వరదల సమయంలో గ్రామస్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించేటప్పుడు అవసరమైనటువంటి ట్రాక్టర్లకు, కావలసిన డీజిల్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో సాధల శంకర్ ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని మరణించాడు .మృతునికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు అతని భార్య మానసికంగా బాగాలేకపోవడంతో చిప్పలపల్లి గ్రామంలోని యువకులు, పెద్దలు తోచిన ఆర్థిక సాయం అందచేశారు వీరితో పాటు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు కు విద్యాసాగర్ రావు వారి ఆర్థిక పరిస్థితి తెలుపగా వారు స్పందించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం జూకంటి హనుమంతరావు రు 5000 రూపాయలు మాచేట్టి లక్ష్మణ్ రు 5000 రూపాయలు ఆర్థిక సాయం జడ్పీటీసీ రు 2000 రూపాయలు మొత్తం రూపాయలు 60 వేల రూపాయలు చందాలు చేసి మృతుని కుటుంబం కు అందచేశారు.దాతలకు నిరుపేద కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

# కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించి వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

## ఎంపీపీ జనగామ శరత్ రావు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )**

అకాల వర్షాలు ఈదురు గాలులకారణంగా కూలిపోయిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని ముస్తాబాద్ ఎంపీపీ,జనగామ శరత్ రావు రాష్ట్ర ప్రభుత్వం ను కోరారు. రామ లక్ష్మణ్ పల్లి. తూర్కపల్లి గ్రామాలలో ఇటీవల అకాల వర్షాలు ఈదురు గాలుల కారణంగా కూలిపోయిన పక్షికంగా దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. బాధితులను ఓదార్చారు. ముస్తాబాద్ మండల వ్యాప్తంగా ఈదురు గాలులకు వర్షాలకు కూలిన ఇళ్లను జిల్లా ఉన్నతాధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం ఇచ్చి.. ఆదుకోవాలని ఎంపీపీ జనగామ శరత్ రావు అన్నారు . మళ్లీ వర్షం వస్తే తాము ఎక్కడ ఉండాలో..అర్థం కావడంలేదని వాపోతున్నారని అన్నారు.. కూలిన ఇండ్లను స్థానిక నాయకుల తో కలిసి సందర్శించి బాధితులకు ధైర్యం చెప్పారు

# పంచవటి కాలనీలో పర్యటించిన కమిషనర్ ప్రదీప్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 28 / అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపల్ పరిధిలోని పంచవటి కాలనీలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ పర్యటించారు. కాలనీలో వ్యాపారస్తులు రోడ్ ను ఆక్రమించటం వలన ట్రాఫిక్ సమస్యలు పెరిగినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుల్కాపురం నాలా పూడిక వెంటనే మరమత్తులు ప్రారంభించాలని కోరారు. కాలనీలోని రోడ్లన్నీ గుంతలమయంగా తయారయ్యాయన్నారు. వర్షకాలం మొదలయ్యే లోగా గుంతలన్నీ పూడ్చకపోతే ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. మెయిన్‌రోడ్ లో ట్రాన్స్‌కో వాళ్ళు కట్టిన ఛాంబర్ రోడ్డు చాలా ఎత్తుగా ఉండడం వల్ల ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. దానిని సరి చేయాలని కోరామన్నారు. కాలనీలో చాలా మంది బిల్డర్లు నిబంధనలకు విరుద్ధంగా 6 అంతస్తులు ఆ పై పెంట్ హౌస్ లు నిర్మిస్తున్నారన్నారు. వెంటనే యాక్షన్ తీసుకోవాలని కాలనీ వాసులతో కలిసి కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేవారు. త్వరలోనే సమస్యలు అన్ని పరిస్కారిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రెడ్డి, వైజీకే మూర్తి, రామసుబ్బారెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రాఘవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు కొనుగోలు పై అవగాహనా

**చొప్పదండి /కరీంనగర్,మే 28( అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని కొలిమికుంట, ఆర్నాకొండ, కట్నాపల్లి ,కొలిమికుంట ,చాకుంట,చిట్యాలపల్లి గ్రామాలలోవ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలు విషయం లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ యొక్క అవగాహనా లో 1)రైతులు లూజుగ ఉన్న సంచుల తో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు. 2)రైతు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తపనిసరిగా తీసుకోవాలి. 3)విత్తన ప్యాకెట్ ను మరియు బిల్లు ను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రం గా దాచుకోవాలని .4)లైసెన్స్ ఉన్న డీలర్ వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని ఈయొక్క అవగాహన లో రైతుల కు అవగాహన కలిపించకల్పిం%జష్ట్రసర్ఈ కార్యాక్రమం లో రైతులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు ,వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.



# మణికొండ ఆర్టీఏ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ తనిఖీలు

**అధికారులు, ఏజెంట్ల పాత్రపై ఆరా**

**ఈ మేరకు నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్న అనీశా అధికారులు**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 28 / అక్షరం న్యూస్ :**

రంగారెడ్డి జిల్లా మణికొండ ఆర్టీఏ కార్యాలయంపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలను పురస్కరించుకొని కార్యాలయంలో కార్యాలయానికి వచ్చిన విజిటర్లను పంపించేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో ఆర్టీఏ అధికారుల వద్ద పలు రికార్డులను పరిశీలించి లోపాలను గుర్తించినట్లు, తనిఖీలు నిర్వహించే సమయంలో కార్యాలయంలో 15 మంది( ఏజెంట్లను) గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ శాఖ ఉద్యోగుల పనితీరుపై కూడా నివేదికను తయారు చేయనున్న ట్టు, కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, ఏజెంట్‌ల పాత్రలపై సమగ్ర నివేదిక తయారు చేయనున్నట్లు అంతర్గత సమాచారం. తయారు చేసిన ఈ నివేదికను ఏసీబీఉన్నతాధికారులకు పంపి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటారని తెలుస్తుంది.

# రెండవ రోజు ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు













**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 28 / అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీ వెంకన్న గుట్టపై వెలసిన శ్రీ భూ నీలా సహిత సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో సప్తమ వార్షికోత్సవాల్లో భాగంగా రెండవ రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నిత్యారాధన, గోష్టి, నృసింహ యిష్టి, రోజు వారి హవన కార్యక్రమాలు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ, సాయంకాలం బలిగజ్జలు, శ్రీవారి పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత వైభవంగా భక్తులు ఆనంద పారవశ్యం పొందగా ప్రధాన అర్చకులు శ్రీమన్నారాయణ అత్యంత వైభవంగా జరిపించారు.

# కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి.

**-లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**
**-కార్మిక చట్టాలను యదావిధిగా అమలు చేయాలి**
**-కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి.**
**-సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం**

**మెదక్ మే 28 (అక్షరం న్యూస్)**

కార్మికుల కు అందరికీ కనీస వేతనం అమలు చేయాలని,లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక చట్టాలను యదావిధిగా అమలు చేయాలని గత 9 నెలలుగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ మరియు హాస్పిటల్ కార్మికుల వేతనాలు,మున్సిపల్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మెదక్ కెవల్ కిషన్ భవనం లో 3 వ రోజు జరుగుతున్న పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు గత 100 సంవత్సరా ల కు ముందే అనేక ఐక్య పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను,చట్టాలను సాధించుకున్నార ని ఆయన అన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయాల్సిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ ల ను అమలు చేసిందని ఆయన మండిపడ్డారు.సమాజం లో కార్మికుడుఉత్పత్తిచేస్తేనేసమాజంమనుగడకొనసాగుతుందనికార్మికుడిశ్రమద్వారానేఉత్పత్తిసాధ్యమౌతుంది సమాజంకొనసాగుతు ందనిఆయనచెప్పారు.కార్మికులు సాధించుకున్న హక్కులలో కనీస వేతనం ఇవ్వాలని ,పీ ఎఫ్, ఈ ఎస్ ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలనీవి 44 రకాలుగాఉన్నచాలు4లేబర్కోడలుగామార్చింది.ప్రపంచమంతా కరోనా భయంలో ఉంటే దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాత్రం కార్మిక చట్టాలను మార్చే పనిలో ఉన్నారు.బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేసిందని ఆయనఅన్నారు.ప్రభుత్వపథకాల్లోపనిచేసేస్కీమ్.వర్కర్స్.అంగన్వాడీ,అష,మధ్యాహ్న భోజనం కార్మికులు,2 వ ఏ న్ మ్ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఐకేపీ %జశ్శీ% లు వంటి కార్మికులకు గౌరవ వేతనం పేరుతో,పారితోషికాల పేరుతో శ్రమ దోపిడీ చేస్తూ ఎటువంటి చట్టాలు అమలు కాకుండా చేసిందన్నారు.గ్రామ పంచాయితీ కార్మికులు,మున్సిపల్ కార్మికులు వంటి వారి వెట్టి చాకిరి




చేయిస్తూఅప్పుడప్పుడు వేతనాలు సకాలంలో చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని ఆయన అన్నారు . గ్రామీణ ప్రాంతాల లో ప్రజలకు అందుబాటులో ఉండీ సేవలు అందించే కార్మికులు,పారిశ్రామిక రంగం లో పని చేసే కార్మికులు కనీస వేతనాలు లేక అత్యధిక గంటలు పని చేసి చాలి చాలని జీతాలతో జీవితం గడుపుతున్నారని ఆయన అన్నారు. 8 గంటల పని విధానం నుండి 12 గంటలకు పెంచి శ్రమ దోపిడీ చేస్తుందన్నారు.భారత దేశంలోఉన్నకేరళరాష్ట్రంలోకనీసవేతనంఅమలుఅవుతున్నది.కార్మికచట్టాలనుఅమలుచేస్తున్నదన్నారు.వల స కార్మికుల పేర్లు నమోదు చేసుకొని వారికి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.మరి కేంద్ర బీజేపీ
ప్రభుత్వందేశవ్యాప్తంగాకార్మికులకుఅండగాఉండాల్సిందిపోయికార్మికులకుఅన్యాయంచేస్తుందన్నారు.అం తిమంగా కర్మకులు కార్మిక చట్టాలను కాపాడుకోవడం కోసం కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ,కార్మికులకు నష్టం కలిగించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాడడానికి కార్మికులంతా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీజిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కే నర్సమ్మ,కే.మల్లేశం, ఏ మహేందర్,జిల్లా కమిటిసభ్యులునాగరాజు,సంతోష్,బాగయ్యా,నాయకులునరేందర్,అజయ్,దేవయ్య,సక్కుబాయి,నాగమణి ,వసంత,అశోక్,ప్రవీణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ గోప్యతను కాపాడాలి

**– జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంత్ కె.జెండగే**

**యాదాద్రి, మే 28 (అక్షరం న్యూస్)**

కౌంటింగ్ గోప్యతను కాపాడాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంత్ కె.జెండగే కౌంటింగ్ సిబ్బందికి సూచించారు.భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి జూన్ 4 వ తేదీన స్థానిక ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో కౌంటింగ్ పురస్కరించుకొని మంగళవారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ఆయన మాట్లాడారు.ఉదయం పూట తుంగతుర్తి,మునుగోడు,ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంట్లు,మధ్యాహ్నం భువనగిరి,ఆలేరు,నకిరేకల్,జనగాం అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి కౌంటింగ్ సూపర్వైజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్లకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.కౌంటింగ్ విధులలో కౌంటింగ్ గోప్యతను కాపాడాలని,ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు,నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని,నిష్పక్షపాతంగా,పారదర్శకతతో కౌంటింగ్ విధులు నిర్వహించాలని సూచించారు.తిరిగి జూన్ 2 న రెండవ విడత శిక్షణ ఉంటుందని తెలిపారు.కౌంటింగ్ కేంద్రంలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని,కౌంటింగ్ సిబ్బంది ఉదయం 6.00 గంటలకు తమకు కేటాయించిన టేబుళ్ల వద్ద సిద్ధంగా ఉండాలని,కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో ఇవిఎం యంత్రాల సీల్ తీయాలని, పోలైన



ఓట్లను అభ్యర్థి వారిగా ప్రదర్శించాలని, పోలైన ఓట్ల వివరాలను సరిగా నమోదు చేయాలని, పూర్తి అప్రమత్తతతో పారదర్శకంగా కౌంటింగ్ విధులు నిర్వర్తించాలని సూచించారు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్,మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాధరెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి,జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# జూన్ 4న కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-ఉదయం 8 గంటలకే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభం**
**-ప్రతిరౌండ్ కౌంటింగ్వివరాలుఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలి.**
**-రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**జనగామ, మే 28 (అక్షరం న్యూస్)**

జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధానఎన్నికలఅధికారి వికాస్రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికలకౌంటింగ్ నిర్వహణఏర్పాట్లపై జిల్లాఎన్నికలఅధికారులు,సహాయరిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షసమావేశంనిర్వహించారు.ఈవీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్(రెవెన్యూ) రోహిత్ సింగ్లతో కలిసి జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ఈసందర్భంగారాష్ట్రప్రధానఎన్నికలఅధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,జూన్4న నిర్వ హించే పార్లమెంటు ఎన్నికలకౌంటింగ్కుఅన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజా వుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్దఅవసరమైనసౌకర్యాలుకల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలన్నారు.ప్రతిఅసెంబ్లీసెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్లో నిర్దేశితరౌండ్ల వారీగా కౌంటింగ్ను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.
జూన్4న ఉదయం8గంటలకేపోస్టల్బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుం దని,అనంతరం ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎన్నికల సంఘంనిర్దేశించినమార్గదర్శకాలనుపాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విద్యుత్అంతరాయంలేకుండా చూడాలని, అదే విధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద హైస్పీడ్ తో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు.కౌంటింగ్సిబ్బంది,కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకిఎటువంటిఎలక్ట్రా నిక్ పరికరాలు తీసుకొని వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేశారు.ప్రతికౌంటింగ్ కేంద్రం వద్ద ఫలి తాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగామీడియా సెంటర్ను ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను



ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జీగా నియమించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి, కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు.ఎన్నికల ఫలితాలుప్రకటించిన తర్వాత శాంతిభద్రతలపరిరక్షణకు కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాలప్రకటనఅనంతరంఈవీఎంయంత్రా లను గోడౌన్కు తరలించేందుకుఅవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలన్నారు.
ఈవీడియోసమావేశంఅనంతరంసంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ఎన్నికలఅధికారి, రీజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ, కౌంటింగ్ సక్రమంగా నిర్వహించేందుకుపక్కాఏర్పాట్లు చేయాలనిసూచించారు.అవసరమైనమేరకు అధికారులను, సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.ఈసమావేశంలో ఆర్డీఓ డీఎస్. వెంకన్న, సంబంధిత ఎన్నికల విభాగం అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**– ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించేలా పూర్తి చేసుకోవాలి**
**– రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**

**యాదాద్రి, మే 28 (అక్షరం న్యూస్)**

కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు.మంగళవారం నాడు కౌంటింగ్ ఏర్పాట్లకు సంబంధించి పార్లమెంటు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు,జిల్లాల కలెక్టర్లు,పోలీస్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.జూన్ 4వ తేదీన పార్లమెంటు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సందర్భంగా చేపట్టాల్సిన చర్యల గురించి ఆయన పలు సూచనలు చేశారు.ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించాలని,కౌంటింగ్ రోజున ఉదయం 6 గంటల వరకు అందరూ ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకునేలా చూడాలని,ఈ మేరకు అభ్యర్థులు,వారి తరపున హాజరయ్యే ఏజెంట్లకు కూడా సమాచారం అందించాలని సూచించారు.ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని,మొదటగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును ప్రారంభించాలని తెలిపారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఓట్ల లెక్కింపు కోసం అవసరమైన అన్ని సదుపాయాలు కౌంటింగ్ సెంటర్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ముఖ్యంగా విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.ఓట్ల లెక్కింపుపై సిబ్బందికి శిక్షణ తరగతుల సందర్భంగా స్పష్టమైన అవగాహన కల్పించాలని,ప్రశాంత వాతావరణంలో పూర్తి పారదర్శకంగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు.ఓట్ల లెక్కింపునకు సంబంధించిన వివరాలను రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడించే సమయంలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే,డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర,అదనపు కలెక్టర్లు పి.బెన్ షాలోమ్,కే.గంగాధర్,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# అన్నదాతపై పోలీసు లాఠీ

**ఆదిలాబాద్‌లో రైతులపై ఖాకీల చిందులు.. పత్తివిత్తనాల కోసం ఓ సెంటర్ వద్ద ఉద్రిక్తత**
**క్యూలైన్లలో తొక్కిసలాట.. చెదరగొట్టిన పోలీసులు.. లాఠీచార్జి చేయలేదు: ఎస్పీ ఆలం**
**రాష్ట్రమంతటా విత్తనాల కోసం రైతన్నల వెతలు.. వృద్ధుల నుంచి పిల్లల దాకా బారులు**
**పత్తి, జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాల కోసం ఉదయం నుంచే పడిగాపులు**
**లాఠీలతో చెదరగొట్టిన పోలీసులు**
**బందోబస్తు నడుమ అరకొర పంపిణీ**
**తిండీ తిప్పలు లేక పడిగాపులు**






ఆదిలాబాద్, మే 28 : దుక్కులు సిద్ధం చేసి, విత్తనాల కోసం పోతే రైతులకు నరకయాతన తప్పడం లేదు. ఆదిలాబాద్‌లో మంగళవారం పత్తివిత్తనాల కోసం ఎండను లెక్కచేయకుండా గంట ల తరబడి బారులు తీరిన రైతులపై పోలీసులు చిందులు తొక్కారు. ఒకానొక దశలో తోపులాట జరగడంతో లాఠీలతో చెదరగొట్టారు. ఆరురోజులుగా ఎదురుచూస్తున్న ఆర్‌సీహెచ్ 659 రకం పత్తి విత్తనాల స్టాక్ మంగళవారం వచ్చిందని తెలిసి వేలాది మంది రైతులు ఉదయం ఆరు గంటల నుంచే పలు కేంద్రాల వద్దకు చేరుకున్నారు. తిండీ తిప్పలు లేక లైన్లలో నిరీక్షించారు. చాలా దుకాణాలను స్టాక్ లేదని మూసేయడంతో ఓ సెంటర్ వద్దకు రైతులు ఒక్కసారిగా దూసుకువచ్చారు. కొంత తోపులాట జరగడంతో పోలీసులు వచ్చి లాఠీలతో అదిలించారు. పెద్ద సంఖ్యలో పహారాకాస్తూ విత్తన విక్రయాలను కొనసాగించారు. కేంద్రాల వద్ద ఆధార్ కార్డులతో మహి ళా రైతులు, వృద్ధులు, యువకులు, పిల్లలు సైతం విత్తనాల కోసం క్యూ కట్టారు. మండుటెండలో తిండీతిప్పలు మరిచి, కనీసం తాగునీరు, నీడ వసతి లేక ఇబ్బందులు పడ్డారు.

**గంటలోనే అయిపోయిన విత్తనాలు**

పత్తి విత్తనాల కోసం దాదాపు 4గంటల దాకా క్యూ కట్టినా ఒక్కో రైతుకు వ్యాపారులు 2ప్యాకెట్లు మాత్రమే విక్రయించారు. కొన్ని దుకాణాల్లో గంట లోనే విత్తనాలు అయిపోవడంతో చాలామందికి నిరాశతో వెనుదిరిగారు. స్టాక్ తక్కువ ఇచ్చారని, మొత్తం అమ్మేశామని వ్యాపారులు అమ్మకాలు నిలిపివేయడంతో రైతులు మరో దుకాణం వైపు పరుగు లు తీయడం కనిపించింది. ఒక్కొక్కరికి 5 నుంచి 8 ప్యాకెట్లు అవసరముంటే కేవలం రెండే ఇస్తే ఎలా అని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో దుకాణాలు ఎక్కువగా ఉండే గాంధీచౌక్ ప్రాంతంలో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

**పచ్చిరొట్ట, జనుము, జీలుగ కోసం బారులు**

వడ్లు, పత్తి, మక్క, సోయాబీన్ తదితర విత్తనాలే కాదు.. కనీసం పచ్చిరొట్ట, జీలుగ, జనుము విత్తనాలు కూడా లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారు. డిమాండ్‌కు సరిపడా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కావడంతో మంగళవారం రాష్ట్రమంతటా మండుటెండలో వ్యవసాయ శాఖ కార్యాలయాలు, గోడౌన్లు, ఆగ్రోస్, డీసీఎమ్మెస్ దుకాణాలు, సహకార సంఘాల వద్ద పడిగాపులు కాశారు. గంటల తరబడి క్యూలో ఉండలేక పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్‌కార్డులు వరుసలో పెట్టి తమ వంతు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ఏడీఏ కార్యాలయానికి పచ్చిరొట్ట విత్తనాల కోసం పరిసర గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పోలీస్ పహారా నడుమ టోకెన్లు, విత్తనాల పంపిణీ కొనసాగినా గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన సొసైటీ కార్యాలయం ఎదుట పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతులు పొద్దంతా ఎదురుచూసినా దొరక్కపోవడంతో ఇంటిబాట పట్టారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ వ్యవసాయ గోడౌన్ ఎదుట రైతులు పచ్చిరొట్ట కోసం క్యూ కట్టడం కనిపించింది. ఎండకు తాళలేక పాస్‌బుక్ జిరాక్స్‌లు వరుసలో ఉంచారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లోని రెండు ఆగ్రోస్ కేంద్రాల వద్ద జనుము, జీలుగు విత్తనాల కోసం ఉదయం 6గంటల నుంచే లైన్లు కట్టారు.

పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్‌లను లైన్‌లో పెట్టి ఎదురు చూసినా రెండెకరాలకు ఒకటే బస్తా ఇవ్వడంతో గొణుగుకుంటూ వెనుదిరిగారు. చాలా మంది ఉత్త చేతులతోనే ఇండ్లకు వెళ్లారు. మెదక్ జిల్లా పాపన్నపేటలోని ఆగ్రోస్ సెంటర్, కొత్తపల్లి సహకార సంఘం వద్ద జీలుగ విత్తనాల కోసం రైతులకు ఎదురుచూపులు తప్పలేదు. ఎండ తీవ్రంగా ఉండటంతో పాస్ పుస్తకాలను లైన్లో ఉంచి నిరీక్షించారు. ఖమ్మం జిల్లా బోనకల్‌లో ఓ విత్తన డీలర్ వద్ద ఉదయం నుంచే పత్తి విత్తనాల కోసం రైతులు క్యూకట్టినా దొరక్కపోవడంతో చాలామంది నిరాశతో వెనుదిరిగారు.

# కవితకు బెయిల్‌పై రేపు తీర్పు?

## ఢిల్లీ హైకోర్టులో ముగిసిన వాదనలు



హైదరాబాద్, మే 28 : ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించిన కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ ఇచ్చే విషయమై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం ఇరు పక్షాల వాదనలు ముగిశాయి. తీర్పు గురువారం వెలువడే అవకాశమున్నట్టు తెలిసింది. కవిత తరఫు న్యాయవాది నితీశ్ రాణే వాదనలు వినిపిస్తూ ఎటువంటి కారణాలు చూపించకుండానే సీబీఐ కవితను అరెస్టు చేసిందని అన్నారు.

కవిత సాక్ష్యాలను ధ్వంసం చేసిందనడం సరికాదని, తాను వాడిన ఫోన్లను తన అవసరం తీరిన తర్వాత సహాయకులకు ఇచ్చారని తెలిపారు. ఈడీ అధికారులు ఆ ఫోన్లును ఇవ్వాలని కోరిన వెంటనే ఆమె సహాయకులు ఫార్మాట్ చేసి ఇచ్చారని, కవిత వాటినే ఈడీ అధికారులకు కూడా అందజేశారని చెప్పారు. ఇందులో సాక్ష్యాలను ధ్వంసం చేయడమన్నదే లేదని స్పష్టం చేశారు.

# బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచాల్సిందే



హైదరాబాద్, మే 28 :పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 20నుంచి 42శాతానికి పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సచివాలయంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతకతో ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో బీసీ సంఘం నేతలు చర్చలు జరిపారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని కోరారు.
ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 45శాతం ప్రాతినిధ్యం కల్పించారని, జనరల్ స్థానాల్లో కూడా బీసీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎంపీపీ, చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు ఇస్తుంటే.. ఇకడ ఎన్నికల వాగ్దానం మేరకు రిజర్వేషన్లు పెంచకుండా అన్యాయం చేయడం సరికాదని ఆర్.కృష్ణయ్య వాపోయారు.

# ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలి

- జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి
- ఏకరూప దుస్తుల తయారీ తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.28 / అక్షరం న్యూస్‌బీ జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. మంగళవారం పాల్వంచ మరియు బూర్గంపాడు మండలంలో గల కుట్టు కేంద్రాలను మరియు అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ నందు ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ వారికి నిర్దేశించిన ఏకరూప దుస్తులు మరియు ఇప్పటివరకు పూర్తి అయిన ఏకరూప దుస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తు ల తయారీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. పాల్వంచ మండలం సీతారాంపురం ఆవాస కేంద్రం నందు ఏర్పాటు చేసి ఏకరూప దుస్తుల కేంద్రం ను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఏకరూప దుస్తులు పూర్తి అయినవి ఇంకా ఎన్ని కావలసి ఉన్నవి ఎన్ని అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 5 నాటికి తయారీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీతానగరం ప్రజలు తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఏఈ మిషన్ భగీరథ ను సమస్య గురించి అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరించ వలసిందిగా ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.

### బూర్గంపాడు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసిన కలెక్టర్

బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామపంచాయతీ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులనుకలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యుత్ తీకరణ పనులు ఎందుకు చేపట్టలేదని అధికారులను అడుగగా తమకు అందిన నివేదిక అందు విద్యుదీకరణ పనులు లేనందున చేపట్టలేదని అధికారులు తెలిపారు. అనేకమార్లు టెలికాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుదీకరణ పనులు నివేదిక నందు చేర్చకపోవడం పట్ల ఎంపీడీవో, ఎంఈఓ మండల అసిస్టెంట్ ఇంజనీర్ దీనికి సంబంధించి వివరణ రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కుట్టు కేంద్రం తనిఖీ చేశారు కేవలం 15 శాతం మాత్రమే కుట్టు పని పూర్తి అయిందని అసహనం వ్యక్తం చేశారు. దుస్తుల తయారీ వేగవంతం చేయాలని దానికి అనుగుణంగా టైలర్ లను పెంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, తాసిల్దారు వివేక్ మరియు ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**మండల వ్యవసాయ అధికారి వెంకటేష్**






రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -28(అక్షరం న్యూస్ )

వానాకాలం సాగు కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని ఎరువుల దుకాణాల యజమానులకు వ్యవసాయ మండల అధికారి వెంకటేష్ సూచించారు మంగళవారం ముస్తాబాద్

మండల పరిధిలోని ఉన్న సొసైటీ, ఆగ్రోస్, ప్రైవేట్, విత్తన, ఎరువుల షాప్ లను తనిఖీ చేశారు. పురుగు మందులు, రికార్డులు, విత్త నాల నిల్వలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రం లోని రైతు వేదిక లో దుకాణాలయజమా నులతో సమావేశం ఏర్పటు చేశారు కాలం చెల్లిన పురుగుమందులు, నాణ్యతలేని విత్తనాలను రైతులకు విక్రయించొద్దన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగు మందులను దుకాణంలో ఉంచు కోవద్దని సూచించారు . ప్రభుత్వం సూచించిన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని చెప్పారు. రైతులకు నకిలి విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిల్వ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని డీలర్లను అదేశించారు. రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, ఎమ్మార్పి ధరకే అమ్మకాలు జరపాలని, ఈ పాస్ మిషిన్ ద్వారా అమ్మాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఏ ఈ ఓ లు విత్తన,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు

## జై హనుమాన్..జై శ్రీరామ్.. ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

- జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన మల్లాపూర్




కరీంనగర్, తిమ్మాపూర్ మే 28 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లో హనుమాన్ మాలదారులు మంగళవారం మాజీ సర్పంచ్ మామిడి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.ప్రత్యేక వాహనంలో ఆంజనేయ స్వామి విగ్రహంతో హనుమాన్ మాలధారణ స్వాములు హనుమాన్ ఆలయం నుండి గ్రామ పుర వీధుల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో శోభయాత్ర చేశారు.మహిళా భక్తులు నీళ్ల బిందెలతో ఎదురెళ్లి నీళ్లు పోసి మొక్కుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ రామ జయరామ జయ జయరామ అంటూ రామనామ స్మరణ చేసుకుంటూ డీజే పాటలు మేల తాళాల మధ్య స్వాములు నృత్యాలు చేస్తూ భక్తులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రేణుక దేవి జమదగ్ని కళ్యాణ మహోత్సవం

- సిద్ధోగం లో పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్



రాజన్న సిరిసిల్ల/ గంభీరావు పేట/మే 28 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుకా దేవి జమదగ్ని 53వ కళ్యాణ వార్షికోత్సవం సందర్భంగా ఎల్లమ్మ సిద్ధోగం ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు పోచమ్మ బోనాలు, రెండవ రోజు నల్ల పోచమ్మ బోనాలు,చివరి రోజు అయిన మంగళవారం అమ్మవారికి ఇష్టం అయిన 7 అంత్రల బోనాన్ని పుర విధుల గుండా ఊరేగుంపుగా అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లుగారి నర్సగౌడ్ మాట్లాడుతూ అమ్మవారు సర్వ జనులందరికి ఆయురారోగ్యాలు,సుఖ శాంతులు ప్రసాదించాలన్నారు.సర్వ జనుల క్షేమం కోసం గౌడ సంఘం ఆధ్వర్యంలో సిద్ధోగం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

- ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్

కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య,మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్. సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.గౌడ సంఘం సభ్యులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## అనాధ బాలికల విద్యార్థుల వసతి గృహంలో నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ కార్యక్రమం



హన్మకొండ జిల్లా /బాలసముద్రం /అక్షరం న్యూస్ : అనురాగ్ సొసైటీ ఆధ్వర్యంలో ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.హన్మకొండ కలెక్టరేట్ దగ్గరలోని అనాధ బాలికల బాలసదనం వసతిగృహం విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోట్ బుక్స్, స్టేషనరీ, స్నాక్స్ ,మంగపేట వాస్తవ్యులు దాసరి రాము, మానస దంపతులు వారి కూతురు అమృత వర్షిణి జ్ఞాపకార్థం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఉండే పిల్లలు అంతా పేద, అనాథ పిల్లలు అని అన్నారు. పిల్లలకు వేసవి సెలవులు ముగిసి పాఠశాల లు ప్రారంభానికి ముందే నోట్ బుక్స్, స్టేషనరీ అవసరం ఉండడంతో వారికి సహరించడానికి అందించామన్నారు.అలాగే బాలసదనం పిల్లలకు, శిశుగృహ పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, కేక్స్ పంపిణీ చేయడం జరిగింది,పిల్లలు బాగా చదువుకోవాలని అన్నారు. మరో అతిథి రిటైర్డ్ సి. డి పి. ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ తో మంచి నడవడికతతో ఒక లక్ష్యము పెట్టు కొని చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువు కోవాలని అన్నారు. అప్పుడే మంచి ఉద్యోగాలు వస్తాయని ,ఉన్నత స్థానాలు చేరుతారని అన్నారు. అందివచ్చిన అవకాశాలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, రిటైర్డ్ సి. డి. పి. ఓ.విజయలక్ష్మీ, దాసరి రాము, మానస, చరణ్ కుమార్ , గోకారపు మౌనిక, బాలదనం నిర్వహణ సిబ్బంది రాజేశ్వరి విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతికి ఘన నివాళి...



ఖమ్మం/తల్లాడ మే 28 (అక్షరంన్యూస్)

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి

తారక రామారావు 101 జయంతి సందర్భంగా వైరా మండలం స్టేజి పినపాక గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామినేని. విజయభాస్కర్, నల్లమల. వీరభద్రరావు, తన్నీరు. విద్యాసాగర్, అనుమోలు. వెంకటేశ్వరరావు, పఠాన్ జానీ, తుమ్మలపల్లి. అర్జునరావు, కృష్ణారావు , నరసింహరావు, రణధీర్, వినయ్ చౌదరి, తన్నీరు. కిషోర్, కృష్ణమోహన్, రామకృష్ణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

## గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై శిక్షణా...

**అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్**





ఖమ్మం/ తల్లాడ మే 28 (అక్షరంన్యూస్)

జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల

అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్లకు గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, సూచనలు చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరిక్షల నిర్వహణ చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి సారిగా బయోమెట్రిక్ పద్ధతిన పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 52 సెంటర్లు ఏర్పాటు చేయగా, 18403 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు ఆయన అన్నారు. డిపార్ట్ మెంట్ అధికారులు పరీక్షల ముందు రోజు పరీక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు పరిశీలించి, నివేదిక సమర్పించాలని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరిక్ష కేంద్రాన్ని తెలుసుకోవాలని తెలిపారు. జూన్ 01 నుండి అభ్యర్థుల హాల్ టికెట్స్ టిజిఎస్పిఎస్సి సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్థులు పరిక్షా కేంద్రానికి ఉదయం 9.00 గంటలకే చేరుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు గేట్లు మూసివేయాలని అధికారులని ఆదేశించారు. మహిళా అభ్యర్థులను తనిఖీలు చేయడానికి, ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్ష హాలులో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థికి అభ్యర్థికి ఒక మీటరు దూరం పాటించేలా చూడాలని అన్నారు. ప్రతి అభ్యర్థి హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి వెంట తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ పై అభ్యర్థి ఫోటో సరిగా లేకపోతే గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించుకొని, సొంత డిక్లరేషన్ రాసి ఇవ్వాలని, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్కాడ్స్ , డిపార్ట్మెంట్ అధికారులకు కూడా సెల్ ఫోన్ లు అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులకు ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్, సెల్ ఫోన్లకు అనుమతి లేదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి. రాజకుమార్, జిల్లా అధికారులు ఫ్లైయింగ్ స్కాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు దారుణ హత్య



కరీంనగర్, తిమ్మాపూర్ మే 28 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన గోపు ప్రశాంత్ రెడ్డి (24)అనే యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన మంగళవారం ఉదయం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పచ్చునూర్ కు చెందిన ప్రశాంత్ గత 10 సంవత్సరాల క్రితం తన తల్లి తండ్రులు రమా - రఘునాథ్ రెడ్డి చనిపోడంతో అన్న వరంగల్ లోని ఓ ప్రైవేట్ సంస్థలో పని చేస్తూ జీవిస్తుండగా ప్రశాంత్ రెడ్డి స్వగ్రామంలోనే ఉంటున్నాడు.ఐతే ఇదే గ్రామానికి చెందిన నన్నవేని రమేష్ యాదవ్, గాజు శంకర్ యాదవ్ తో ప్రశాంత్ రెడ్డకి ఉన్న వ్యక్తిగత గొడవల కారణంగా మంగళవారం తెల్లవారుజామున నన్నవేని రమేష్ యాదవ్, గాజు శంకర్ యాదవ్ తమ అనుచరులతో కలిసి ప్రశాంత్ రెడ్డి ఉంటున్న ఇంట్లోకి చొరబడి దాడి చేసేందుకు ప్రయత్నించగా ప్రశాంత్ రెడ్డి తప్పించుకుని వెళ్లి పోయాడని పచ్చునూర్ లోని చుట్టుపక్కల వారు తెలిపారు.తప్పించుకున్న ప్రశాంత్ రెడ్డి ఊటూర్ లోని రామాలయం వద్ద ఉన్నాడని తెలుసుకున్న రమేష్, శంకర్ లు జిప్సీ వాహనంలో అక్కడకు వచ్చి ఇనుప రాడులతో ప్రశాంత్ రెడ్డిపై దాడీ చేస్తుండగా ప్రశాంత్ రెడ్డి ఒక బావి బొందలో పడ్డాడు అందులో నుండి ప్రశాంత్ ను బయటకు తీసి మరీ దాడీ చేస్తుండగా ఆలయం వద్ద ఉన్న హనుమాన్ మాల ధరించిన స్వాములు ఆపే ప్రయత్నం చేయగా రమేష్, శంకర్ లు స్వాములను అక్కడ ఉన్న గ్రామస్తులను బెదిరిస్తూ ప్రశాంత్ రెడ్డిపై ఇనుప రాడులతో తీవ్రంగా దాడి చేయడంతో ప్రశాంత్ రెడ్డి జీవచ్ఛవంలా పడిపోయాడు, అంతటితో అతడిని వదలిపెట్టక జిప్సీలో వేసుకొని వెళ్ళిపోయారని ఆలయం వద్ద ఉన్న స్వాములు, స్థానికులు తెలిపారు.స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి ప్రశాంత్ రెడ్డి కోసం గాలిస్తున్న క్రమంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లికి సమీపంలోని వాగులో ప్రశాంత్ రెడ్డి మృతదేహం లభ్యమవగా, మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మాదాసు రాజ్ కుమార్ తెలిపారు.

## అశ్వారావుపేట అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్పోస్ట్ పై ఏసీబీ దాడులు..



ఖమ్మం/తల్లాడ మే 28 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట లోని అంతర్ రాష్ట్ర రవాణా చెక్ పోస్టుపై ఏసీబీ

ఆకస్మిక దాడులు నిర్వహించారు. లారీ డ్రైవర్ల లాగా మెడలో కండువాలు వేసుకున్న చెక్ పోస్ట్ లోకి ప్రవేశించి ఏసీబీ అధికారులు చెక్ పోస్ట్ లో సోదాలు చేపట్టారు. ఖమ్మం ఏసీబీ డిఎస్పి వై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏసీబీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం అశ్వారావుపేట అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్ పోస్ట్ పై నిర్వహించిన సోదాలలో.. చెక్ పోస్ట్ సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వాహనాల ఉండే టైర్లను బట్టి రేట్లను ఫిక్స్ చేసి.. 22 చక్రాల వాహనానికి రూ.800, 16 చక్రాల వాహనానికి రూ400, 12 చక్రాల వాహనానికి రూ.200 చొప్పున పాసింగ్ ఫీజ్ పేరిట అనధికార వసూళ్లకు పాల్పడుతున్నారు. పత్రాలు సక్రమంగా ఉన్న పాసింగ్ ఫీజు చెల్లించాల్సిందేనని ప్రైవేటుగా ఏర్పాటు చేసుకున్న వ్యక్తుల ద్వారా వసూళు చేస్తున్నట్టు గుర్తించారు. సోదాలలో రికార్డుల లెక్కల్లో లేని రూ.35 వేల అనధికార నగదును స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్ లో పనిచేస్తున్న ప్రైవేటు వ్యక్తుల నుంచి మరో రూ.20 వేలు స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్ లో హుండీలాగా ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ డబ్బాలో వాహనదారులు పాసింగ్ ఫీజు ని వేసేలా ఏర్పాటు చేశారు. వాహనదారులు తమ టైర్లను బట్టి విధించిన రేటు ప్రకారం.. ఆ ప్లాస్టిక్ డబ్బాలో నగదును వేసి వెళ్లడాన్ని ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. ఆ విధంగా వచ్చిన రూ.7 వేలను సైతం స్వాధీనం చేసుకున్నారు. చెక్ పోస్ట్ డ్యూటీలో ఉన్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ రెడ్డి యూనిఫామ్ ధరించకుండా మఫ్టీలో ఉండి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రభుత్వ కార్యాలయంలో హుండీలాగా ఏర్పాటుచేసి లంచాలను తీసుకోవడం నేరంగా పరిగణించి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. ఎంవీఐ జనార్దన్ రెడ్డి తోపాటు మరో ఏడుగురు ప్రైవేట్ వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. ఈ దాడులలో ఏసీబీ ఎస్సైలు సునీల్, శేఖర్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై ఉరి వేసుకుని వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే - 28(అక్షరం న్యూస్ )

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ముస్తాబాద్ మండల కేంద్రం లో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం ముస్తాబాద్ కు చెందిన మీస బాబ్లు (35) గత కొంత కాలంగా తాగుడుకు బానిసై. ప్రతిరోజు తాగుతూ ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో జీవితంపై విరక్తి చెంది, సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు మృతునికి భార్య, ఒక కొడుకు, కూతురు కలరని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# పక్కాగా ఓట్లను లెక్కించాలి..






- ప్రతిదీ రికార్డు అవుతుంది..చిన్న పొరపాటు జరగొద్దు..
- కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..
- పటిష్టమైన భద్రత కల్పించాలి..
- ఈసీఐ నిబంధనలను పాటించాలి..
- ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయాలి..
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కౌంటింగ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష..




ఖమ్మం/ తల్లాడ మే 28 (అక్షరంన్యూస్)

వచ్చే నెల నాలుగో తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల ద్వారా కౌంటింగ్ హాల్లో ప్రతిదీ రికార్డు అవుతుందని, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, కమీషనర్ అఫ్ పోలీస్ సునీల్ దత్, నగర పాలక సంస్థ కమీషనర్

ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

బి. సత్యప్రసాద్, వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. కౌంటింగ్ సందర్భంగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై సిఇఓ దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, చిన్న పొరపాటు జరగకుండా ఓట్ల లెక్కింపు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. ఆయా జిల్లాల్లో కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. నాలుగో తేదీన ఉదయం 8.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, ఈవీఎంల ఓట్లు ఒకేసారి లెక్కించాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ త్వర త్వరగా చేపట్టాలని, జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారుల అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఫలితాల ప్రకటన కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. రౌండ్ల వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని, అన్ని నిర్ధారించుకున్న తర్వాతనే ఫలితాలను ప్రకటించాలని పేర్కొన్నారు. తప్పులు దొర్లితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌంటింగ్ హాళ్ల వద్ద మూడంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని, ఇతరులు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఆయా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు కల్పించాలని తెలిపారు. కౌంటింగ్ పారదర్శకంగా జరిగేలా కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటింగ్ హాల్ బయట ఫలితాలు తెలిసేలా ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఐదేసి వీవీ ప్యాట్స్ నుంచి ఓటర్ స్లిప్పులను తప్పనిసరి లెక్కించాలని ఆదేశించారు. ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది సెల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకెళ్లేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ వస్తువులకు సైతం అనుమతి లేదని పేర్కొన్నారు. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం సిబ్బంది, ఏజెంట్లను కౌంటింగ్ హాల్లోకి పంపించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ఇంటర్నెట్, విద్యుత్తు సౌకర్యం ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌండ్ల వారీగా ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈవీఎంలను కౌంటింగ్ హాల్ కు తీసుకెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని ఒకచోట భద్ర పరచాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో కీలకమైన కౌంటింగ్ సజావుగా సాగేలా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జడ్పి సిఇఓ వినోద్, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డి.ఎం. సివిల్ సప్లయ్స్ శ్రీలత, ఖమ్మం, కల్లూరు, కొత్తగూడెం, అశ్వారావుపేట ఆర్డీవోలు గణేష్, రాజేందర్ గౌడ్, మధు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైలెన్సర్లను మార్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం..జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### -86 ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు ధ్వంసం



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 28 (అక్షరం న్యూస్): ద్విచక్ర వాహనదారులు కంపెనీలతో వచ్చిన సైలెన్సర్లను మార్పు చేస్తే వాహనదారులతో పాటు మార్పు చేసిన మెకానిక్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ హెచ్చరించారు. జిల్లాలో గత నెల రోజుల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీల సైలెన్సర్ల స్థానంలో అధిక శబ్దం వినిపించే సైలెన్సర్ల ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లను గుర్తించి మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో మంగళవారం రోజున సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలో ధ్వంసం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం వినిపించే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనీఖీలు చేపట్టడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది ఏమనగా కంపెనీలతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలని ఎవరైన వాహనదారులు సైలెన్సర్ల మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన ఐదు వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపి సీనియర్ నేత పూనాటి వెంకటేశ్వరరావు కి నివాళులర్పించిన జిల్లా బిజెపి పార్టీ నాయకులు

ఖమ్మం/వైరా మే 28 (అక్షరంన్యూస్)

వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి నాయకుడు పూనాటి వెంకటేశ్వరరావు (76)సోమవారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందారు. గత నాలుగు దినాలు గా గుండె సంబంధిత సమస్యతోప్రసూన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.ఆయనకు బార్య,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.వెంకటేశ్వరరావుబిజేపివైరా మండలాధ్యక్షునిగా, బిజెపి మధిర ఇన్చార్జి గా, జిల్లా కిసాన్ మెర్చా అద్యక్షులు గా, బిజెపి రాష్ట్ర నేతగాసైతం పనిచేశారు,బిజేపి పార్టీకోసం1980నుండి పనిచేస్తూ వచ్చారు. వైరా మండల పరిధిలోని కేజీ సిరిపురంలో వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి





శ్రీధర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, వైరా నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# సింగరేణి భూ సేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి ప్రతినిధి, మే- 28 అక్షరం న్యూస్

సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పెండింగ్ భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి రామగిరి మండలంలోని సుందిళ్ల ముస్యాలల గ్రామాలలో సింగరేణి పరిధి క్రింద గతంలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియ ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి ఆర్.జే.ఎం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి




మ్మం/తల్లాడ మే 28 (అక్షరంన్యూస్)

తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచానికి చాటి చూపించిన యుగపురుషుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగు జాతి గౌరవాన్ని దశదిశలా చాటిచెప్పిన మహనీయుడు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తల్లాడలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో కేక్ కటింగ్ చేసి స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు.

ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సరికొండ శ్రీనివాసరాజు కొమ్మినేని రాము, రావూరి రవి ప్రసాద్, దుగ్గిని వెంకటేశ్వర్లు, గొడ్ల వెంకటరత్నం, బొడ్డు రాము, లక్ష్మణ మ్మినేని నరసింహారావు నున్న రామారావు, నారపోగు ప్రసాద్, మొక్క కృష్ణార్జున, కందుల నారాయణ, దాసరి ప్రసాద్, మల్ల రెడ్డి, రాంబాబు, సురేష్, వడ్డెళ్ళ నాగేశ్వరావు, సేలం నర్సిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కృష్ణ, బొడ్డు మల్లయ్య, పెద్దబ్బాయి, బ్రహ్మం, ఎర్ర అబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాలు అవగాహన కార్యక్రమం



నాగర్ కర్నూల్ జిల్లా/తెల్కపల్లి/మే 28(అక్షరం న్యూస్)

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనం లో మంగళవారం శ్రీనిధి రుణాలు పై సెర్ప్ అధికారులు శ్రీనిధి రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు 2024 -25 సంవత్సరానికి సంబంధించిన నాలుగు కోట్ల 60 లక్షలు టార్గెట్ ఇవ్వడం జరిగింది ఇప్పటికి వరకు ఒక కోటి 10 లక్షలు రుణాలు ఇప్పించడం జరిగింది మంగళవారం 20 లక్షలు రుణాలు ట్యాబ్ సహాయంతో ఐరిస్ ద్వారా కంటి పాపతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది ఇందులో ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది శ్రీనిధిలో నూటికి వడ్డీ 92 పైసలు వాయిదాలు 60 నెలల పూర్తి చేయాలి శ్రీనిధిలో రుణాలు తీసుకునే వాళ్ళు ప్రతి ఒక్కరూ జీవనోపాధి అభివృద్ధి కోసం మెరుగుపరచడం కోసం ఆదాయం పెంపొందించుట కోసం ఈ జీవనోపాధి ద్వారా ఆర్ఎం రీజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్ తెలిపారు గట్టు రాయిపాకల రా కొండ .తెలకపల్లి. గ్రామ సంఘాలలో లోని స్వయం సహాయక సంఘాలు స్వరూప. తార. మహిళా సంఘాలు ఉమా. సరస్వతి. ఝాన్సీ. ఎల్లమ్మ. మహిళా సంఘాలు సభ్యులు మానస .శివ లీల. అంజనమ్మ అనసూయ. ఉషమ్మ . పల్లవి. పార్వతమ్మ ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్ ఫైనాన్స్ శ్రీనిధి మేనేజర్ నాగరాజు ఏపీఎంలు నిరంజన్ అనిల్ సీసీ నిరంజన్ వివో ఏ అరుంధతి. శ్రీనిధి రాము పాల్గోన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు...

**సుల్తానాబాద్ సి.ఐ సుబ్బారెడ్డి.**



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), మే 28, అక్షరం న్యూస్.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సుల్తానాబాద్ సి.ఐ. సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పాలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు . ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పంటలు పండిస్తారని అలాంటి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విధి'గా కంపెనీ విత్తనాలను మాత్రమే విక్రయించాలని, ప్రతి విత్తనం బస్తాకు విధిగా బిల్లును అందించాలని సూచించారు. బిల్లులు లేకుండా విక్రయించవద్దని, తాము నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని తనిఖీలలో పట్టుపడితే షాప్ లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు దుకాణం యజమానిపై విక్రయించిన విత్తనాలపై కేసులు నమోదు అవుతాయని వివరించారు. ఎట్టి పరిస్థితిలో నకిలీ విత్తనాలను విక్రయించద్దని కోరారు. అనంతరం ప్రతి ఒక్కొక్క షాపును క్షుణ్ణంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా లో ఘనంగా 101 వ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలు...



ఖమ్మం/ వైరా మే 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలు ను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి పేదల సంక్షేమం కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి అని కొని ఆడారు. రాష్ట్ర ప్రజలకు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని నింపారని అన్నారు. ఆయన స్థాపించిన సంక్షేమ పథకాలు ఇప్పుడు పరిపాలిస్తున్న రాష్ట్రాలు సైతం అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజవర్గ ఇన్చార్జ్ చెరుకూరు చలపతిరావు, మండల అధ్యక్షుడు చిలారు సురేందర్ , టౌన్ అధ్యక్షులు మన్నేపల్లి ప్రదీప్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవానికి కడియం శ్రీహరికి ఆహ్వానం



జ న గా వ ం జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్ ), మే 28: మండలంలోని కోమల్ల గ్రామంలో ఈ నెల 31న (శుక్రవారం) జరిగే శ్రీవేణుగోపాల స్వామి క ళ్యా ణ మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటికి మంగళవారం గ్రామస్థులు వెళ్లి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లపల్లి కుమారస్వామి, సుల్తాన్ నర్సింహ రెడ్డి, తాటికొండ వెంకటేష్ యాదవ్. బాల్నే పరుశరాములు, వెలిశాల స్వామి, బంద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శత జయంతికి నివాళులర్పించిన అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు

**మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ళ జోసెఫ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన నాయకులు**

ఖమ్మం /తల్లాడ మే 28( అక్షరంన్యూస్)

సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున రావు, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్ ఆధ్వర్యంలో నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, చీకటి వెంకటయ్య తదితరులు ఉన్నారు.




## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బాలికలకు, మహిళలకు అవగాహన సదస్సు..



ఖమ్మం/ తల్లాడ మే 28 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పలు గ్రామాలలో కిషోర్ బాలికలకు, మహిళలకు నెలసరి సమయంలో (రుతుస్రావ సమయంలో) పాటించవలసిన పరిశుభ్రతల గురించి అవగాహన కార్యక్రమాలు వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మల్లారం ,అన్నారు గూడెం, పినపాక ,ముద్దనూరు, కుర్నవల్లి,నారాయణపురం గ్రామాల్లో అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రత్న మనోహర్ పాల్గొని మాట్లాడారు.. కిషోర్ బాలికకు అనగా యుక్త వయసు బాలికలకు మహిళలకు రుతుస్రావం సమయంలో సానిటరీ న్యాప్కిన్స్ వాడాలని వాటిని ప్రతి నాలుగు గంటలకు ఒకసారి మార్చుకోవాలని అదేవిధంగా మహిళలు రుతుస్రావ సమయంలో విశ్రాంతి తీసుకుంటూ మంచి పోషకాహారం తీసుకోవాలని తెలియజేసినారు దీని గురించి బిడియ పడకుండా తల్లులు తగు సూచనలను తమ యొక్క బాలికలకు అందజేయాలని తెలియజేశారు. అదేవిధంగా అధిక రక్త స్రావం వల్ల మహిళలు బాలికలలో రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు , సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, రాజశ్రీ, ఆరోగ్య పర్యవేక్షకులు , ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. .

## మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు





వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/మే 28అక్షరం న్యూస్/మండల పరిధిలోని మంగళవారిపేట,నాజీ తండా,భద్రు తండా గ్రామలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నునవత్ దుర్గ్య అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించారు. వారి పార్థివదేహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే గ్రామంలో బాధవత్ నవీన్ మరణించడంతో వారి కుటుంబానికి పరామర్శించినారు. అనంతరం భద్రు తండా గ్రామంలో మూడు బాస్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు మూడు ఫుల్ సింగ్, బిక్కి మురళి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని నవీన్,గుగులోతు రాజు,లావుడియా కృష్ణ,మాజీ సర్పంచ్ జాటోత్ మంజుల పుల్యా,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు కిషన్ నాయక్,యస్ కె ఫరీద్, దబ్బేట కార్తీక్,మూడు మురళి,పొడుపుగంటి మధు,పరిటాల నాగేశ్వరరావు, కావేటి యాకన్న, పులిగిల్ల నాగరాజు, అంగోత్ వెంకన్న,అన్వర్ పాషా,మూడు దేవేందర్,చత్రు,సభవాట్ సురేష్,అనిల్,గుగులోతు హరిలాల్, గుగులోతు బిక్షపతి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- **శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు**
- **లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులకు గొడుగుల పంపిణీ**




భద్రాద్రి కోతవుడెం/ భద్రాచలం/ మే 28 /అక్షరం న్యూస్ : -లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం సేవలు అభినందనీయమని నిరుపేద కుటుంబాలకు లైన్స్ క్లబ్ అండగా ఉంటుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం నాడు పట్టణంలోని ఫుట్పాత్ పై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుముఖ సేవ కార్యక్రమాలను నిర్వహించడం అభినందినీయమని విపత్కర పరిస్థితులలో నిర్వాసితుల పక్షాన లైన్స్ క్లబ్ అండగా నిలుస్తుందని అన్నారు. భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థలు అనేక రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఇది ఒక శుభ పరిణామం అని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. పుణ్యక్షేత్రమైన భద్రాచలం కు దేశ నలుమూలల నుండి యాత్రికులు వస్తుంటారని ప్రత్యేకంగా శ్రీరామనవమి ముక్కోటి వంటి ఉత్సవాలకు వచ్చే యాత్రికులకు స్వచ్ఛంద సంస్థల వారు చేసే సేవలతో భద్రాచలం పేరు ప్రఖ్యాతలు దేశవ్యాప్తంగా వినపడుతున్నాయని గుర్తు చేశారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మరింతగా విస్తృత పర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ భద్రాచలం అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి ట్రెజరర్ భరత్ కుమార్ లైన్స్ క్లబ్ మెంబర్స్ రమేష్ గౌడ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా టోర్నీకి ఇది మంచి సన్నాహకంగానే ఉంటుంది



హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్

మరో నాలుగు రోజుల్లో మహా సమరం ప్రారంభం కానుంది. జూన్ 2న నుంచి మొదలయ్యే టీ20 వరల్డ్ కప్‌కు అమెరికా-వెస్టిండీస్ ఉమ్మడిగా ఆతిథ్యం ఇస్తున్నాయి. వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకున్న భారత్ పొట్టి ప్రపంచకప్‌లో హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ సారి కప్‌ను ముద్దాడాలని పక్కా ప్రణాళికలతో యూఎస్‌ఏలో అడుగుపెట్టింది. అయితే ప్రత్యర్థితో కంటే జట్టు కూర్పుతోనే భారత్ ఎక్కువగా పోరాడాల్సిన పరిస్థితి తలెత్తింది. గాయాల నుంచి కోలుకుని రిషభ్ పంత్, హార్దిక్ పాండ్య తిరిగి రావడంతో జట్టు బలోపేతంగా మారడంతో పాటు గందరగోళంగా ఏర్పడింది. అంతేగాక ప్రపంచకప్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో కొందరు ఫామ్‌లేమితో ఉన్నారు. అలాగే రెండు నెలలు పాటు ఆటగాళ్లు అవిరామంగా క్రికెట్ ఆడారు. మెగా టోర్నీకి ఇది మంచి సన్నాహకంగానే ఉంటుంది. కానీ టీమిండియాలో ఆడే స్థానాల్లో ఫ్రాంచైజీల తరఫున మన ఆటగాళ్లు ఆడలేదు. వన్‌డౌన్‌లో వచ్చే విరాట్ కోహ్లి ఆర్సీబీ తరఫున ఓపెనర్‌గా వచ్చాడు. మిడిలార్డర్‌లో ఆడాల్సిన సంజు శాంసన్ రాజస్థాన్ రాయల్స్‌కు మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఇక సీఎస్కే తరఫున శివమ్ దూబె నాలుగో స్థానంలో ఆడాడు. కానీ భారత జట్టులో వాళ్లు ఆడే స్థానాలు భిన్నంగా ఉన్నాయి. మరోవైపు దూబె, సూర్యకుమార్ యాదవ్, యశస్వీ జైస్వాల్, హార్దిక్ పాండ్య ఫామ్‌లో లేకపోవడం టీమిండియాను తీవ్రంగా కలవరపెడుతోంది. అయితే ఫామ్ లేకపోయినప్పటికీ ఈ ఆటగాళ్లకు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ల వరకు అవకాశం ఇవ్వాలని టీమ్ మేనేజ్మెంట్ ఆలోచిస్తోంది. భారత్ గ్రూప్ దశ నుంచి సూపర్-8కు అర్హత సాధించడం కష్టతరమేమి కాదు. దీంతో గ్రూప్ స్టేజ్‌లోనే జట్టు కూర్పును సిద్ధం చేసుకోవాలని జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సంజు శాంసన్, అక్షర్ పటేల్, యుజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్‌లను కొన్ని మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం చేయాలని ప్లాన్ చేస్తోంది. తుదిజట్టులో సెలక్ట్ అయ్యే మిగిలిన ఆటగాళ్లు అట్టర్ ఫ్లాప్ అయితే సూపర్-8లో ఈ నలుగురికి అవకాశం ఇవ్వాలని భావిస్తోంది. కాగా, గ్రూప్-ఏలో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, ఆతిథ్య జట్టు అమెరికా ఉన్నాయి. న్యూయార్క్ వేదికగా జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తమ తొలి మ్యాచ్ ఆడనుంది.

భారత తుది జట్టు (అంచనా):

రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసిన టీమిండియా:

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

రిజర్వ్ ప్లేయర్లు: శుబ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

# టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా విజేతగా నిలుస్తుంది

**ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఇయాన్ మోర్గాన్**

హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్

మరో నాలుగు రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. జూన్ 2న మొదలయ్యే ఈ టోర్నీకి అమెరికా-వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ మహా సమరంలో మునుపెన్నడూ లేని విధంగా ఇరవై దేశాలు బరిలోకి దిగుతున్నాయి. వీటన్నింటినీ అయిదు జట్ల చొప్పున నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ స్టేజ్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. సూపర్-8కు క్వాలిఫై అయిన ఎనిమిది జట్లను మళ్లీ రెండు గ్రూప్‌లుగా ఏర్పాటు చేస్తారు. వీటిలో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు చేరుతాయి. సెమీస్‌లో గెలిచిన జట్లు జూన్ 29న బార్బడోస్ వేదికగా ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. దాదాపు నెల రోజుల పాటు సాగే ఈ మెగాటోర్నీలో డిఫెండిగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, ఆతిథ్య జట్టు వెస్టిండీస్, ఆస్ట్రేలియా, భారత్ ఫేవరేటుగా బరిలోకి దిగుతున్నాయి. అయితే టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా విజేతగా నిలుస్తుందని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ ఇయాన్ మోర్గాన్ అన్నాడు. భారత జట్టు బలోపేతంగా ఉందని, ఆటగాళ్లు గాయపడినా గెలుస్తుందని పేర్కొన్నాడు. "టోర్నీ అంతటా గాయాలతో బాధపడినా టీమిండియానే విజేతగా నిలుస్తుంది. దానిలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం భారత్ బలం, లోతుగా అద్భుతంగా ఉంది. అంతలా నాణ్యమైన ప్లేయర్లు ఉండటంతో భారత జట్టులో చోటు సంపాదించని వాళ్ల గురించి మాట్లాడుతున్నాం" అని ఇయాన్ మోర్గాన్ తెలిపాడు. కాగా, టీమిండియా గ్రూప్-ఏలో ఉంది. భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, ఆతిథ్య జట్టు అమెరికా ఉన్నాయి. గ్రూప్-ఏ మ్యాచ్‌లన్నింటికీ అమెరికానే ఆతిథ్యం ఇస్తుంది. భారత కాలమాన ప్రకారం టీమిండియా మ్యాచ్‌లన్నీ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతాయి.

భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్?ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్

రిజర్వ్ ప్లేయర్లు: శుభ్?మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేశ్ ఖాన్

# మన్నత్‌లో షారుక్‌తో గంభీర్ పలుమార్లు భేటీ!



హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్

కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మూడోసారి ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. చెపాక్ మైదానంలో మే 26న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)తో జరిగిన ఐపీఎల్ 2024 ఫైనల్ మ్యాచ్‌లో కేకేఆర్ ఘన విజయం సాధించింది. కేకేఆర్ టైటిల్ సాధించడంలో ఆ జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. పక్కాగా ప్రణాళికలు రచిస్తూ.. వెనకుండి కోల్‌కతాను నడిపించాడు. ప్రస్తుతం గంభీర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. అయితే కోల్‌కతాతో పదేళ్లు ఉండేందుకు గంభీర్‌కు.. కేకేఆర్ సహా యజమాని షారుక్ ఖాన్ బ్లాంక్ చెక్ ఆఫర్ ఇచ్చిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రెండేళ్ల పాటు లక్నో సూపర్ జెయింట్స్‌కు టీమిండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ మెంటార్‌గా ఉన్నాడు. అనూహ్యంగా లక్నోను వదిలి.. ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మెంటార్‌గా వ్యవహరించాడు. గంభీర్‌ను కేకేఆర్‌కు తీసుకొచ్చేందుకు షారుక్ ఖాన్ చాలా పడ్డారట. 2018-2022 మధ్య షారుక్‌తో గంభీర్ తరచూ మన్నత్ (షారుక్ నివాసం)లో భేటీ అయినట్లు వార్తలు వస్తున్నాయి. షారుక్ బ్లాంక్ చెక్ ఆఫర్ ఇవ్వడంతో 2023లోనే లక్నోను వదిలేద్దామని గౌతీ అనుకున్నాడని తెలుస్తోంది. లక్నోతో మంచి సంబంధాలు ఉన్నప్పటికీ.. ఆ జట్టు నుంచి బయటకు రావాలని గంభీర్ నిశ్చయించుకున్నాడట. దాంతో గౌతీని షారుక్ తన ఇంటికి పిలిచాడట. ఇద్దరి మధ్య దాదాపు రెండు గంటల పాటు చర్చ జరిగినట్లు సమాచారం. షారుక్‌తో రెండు గంటల భేటీ అనంతరం కోల్‌కతాకు గంభీర్ రావడం ఖాయమైందని తెలుస్తోంది. ఈ విషయాన్ని ముందుగానే ఎల్ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గోయెంకాకు గౌతీ చెప్పాడట. రెండేళ్లపాటు జట్టును ప్లేఆఫ్స్‌కు చేర్చిన గంభీర్.. టీంను వీడాలనే నిర్ణయం తీసుకోవడంతో గోయెంకా షాక్‌కు గురయ్యారట. ఇదంతా చూస్తుంటే గౌతీని కేకేఆర్‌కు తీసుకొచ్చేందుకు షారుక్ చాలానే కష్టపడినట్లు ఉంది. గంభీర్ రాకతో కేకేఆర్ ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. ప్రస్తుతం షారుక్ చాలా సంతోషంగా ఉన్నాడు.

# కప్పు గెలిస్తే బ్రా లేకుండా ఫోటోలు పెడతానన్న లేడీ ఫ్యాన్

హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్

కోల్‌కతా నైట్ రైడర్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 టైటిల్‌ను గెలుచుకుంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)ని ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి కేకేఆర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఆఖరి మ్యాచ్‌లో మిచెల్ స్టార్క్ నేతృత్వంలోని కేకేఆర్ బౌలర్లు బౌలింగ్ చేసిన తీరుకి ఎస్ఆర్‌హెచ్ బ్యాట్స్‌మెన్‌లు దీనికి పరిష్కారం కనుగొనలేకపోయారు. ఈ క్రమంలో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు చేసిన ఎస్ఆర్‌హెచ్ జట్టు.. చరిత్రలోనే అత్యల్ప స్కోరు చేసి ఫైనల్ మ్యాచ్‌లో ఆలౌట్ అయింది. ఐపీఎల్ ఫైనల్ చరిత్రలో తొలుత బ్యాటింగ్ చేసిన ఓ జట్టు కేవలం 113 పరుగులకే పరిమితమవడం ఇదే తొలిసారి. 10.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 114 పరుగులు చేసి కేకేఆర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా రికార్డు సృష్టించిన ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్.. 2024 ఫైనల్ మ్యాచ్‌లో కిల్లర్ బౌలింగ్ చేసినందుకు స్టార్క్‌కి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇదంతా ఒక ఎత్తు అయితే ఐపీఎల్ 2024 కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు గెలిచినట్లయితే బ్రా లేకుండా ఫోటోలు పోస్ట్ చేస్తానని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ ఐపీఎల్ సీజన్ ఆరంభంలో ఆమె ఈ ఛాలెంజ్ చేసింది. అయితే మే 26న కేకేఆర్ గెలుపుపై ఛాలెంజ్ చేసిన ఆ లేడి ఫ్యాన్‌పై క్రికెట్ ఫ్యాన్స్ దృష్టి పడింది. ఛాలెంజ్ చేసినట్లుగా బ్రా లేకుండా ఫోటోలు పెట్టాలని సోషల్ మీడియాలో ఆ లేడీ ఫ్యాన్‌కు ఎన్నో మెసేజ్‌లు,కామెంట్లు చేశారు. దీంతో ఆ లేడీ ఫ్యాన్, ఛాలెంజ్ చేసినట్లుగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నట్టు ఈ ఉదయం బ్రా లేకుండా తాను దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసింది. అయితే టాప్ లేకుండా ఆమె ఫోటో పెడుతుంది అనుకుంటే బ్రా లేకుండా టాప్ ధరించి ఫోటోలు పెట్టింది. అయితే కామెడీ ఏమిటంటే ఆమె షేర్ చేసిన ఫోటోలు ఆమెవి కాదు. ఎవరివో ఫోటోలు తెచ్చి తన ఫోటోలుగా కలరింగ్ ఇచ్చింది. గూగుల్ ఇమేజ్ సెర్చ్ ద్వారా ఈ నిర్వాకం బయటపడింది.

# ప్రపంచకప్‌లో చోటు దక్కపోవడంపై మౌనం వీడిన రింకూ..



హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్

ఐపీఎల్ 17 వ సీజన్ ముగిసింది. ఈసారి విజేతగా కేకేఆర్ మూడోసారి టైటిల్ ను కైవసం చేసుకుంది. ఇక ఈ టోర్నమెంట్ లో కేకేఆర్ తరుపున బాగా పర్ఫర్మ్ చేసిన వారిలో టీమిండియా యువ సంచలనం రింకూ సింగ్ ఒకడు. ఇకపోతే ప్రస్తుతం భారీ ఫామ్లో ఉన్న ఈ ఆటగాడిని అమెరికా, వెస్టిండీస్ దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న పొట్టి ప్రపంచకప్ కు ఏమికా చేయలేదు బీసీసీఐ సెలక్షన్ కమిటీ.ఇక పొట్టి ప్రపంచకప్ జట్టులో ఎంపిక కాకపోవడంపై రింకూ సింగ్ మొదటి సారి స్పందించాడు. ఈ విషయంపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఏం చెప్పాడనే విషయాన్ని తాజాగా వెల్లడించాడు. ఈ ఐసీసీ మెగా ఈవెంట్ లో చోటు దక్కకపోవడం తనకు ఎంతో బాధ కలిగించిందన్నాడు. మనం ఎంత బాగా ఆడిన టీంలో ఎంపిక అవ్వకపోతే మాములుగా ఎవరైనా బాధపడతారు.. ఈ విషయంలో సెలక్టర్ల తప్పేం లేదని తెలిపాడు. ముఖ్యంగా జట్టు కాంబినేషన్ కారణంగానే తనకి జట్టులో చోటు దక్కలేదని తెలిపాడు.ఇదే విషయం పై మొదట్లో తాను చాలా బాధపడ్డానని తెలుపుతూ.. మన చేతిలో లేని వాటి గురించి ఎక్కువగా ఆలోచించకూడదని నిర్ణయించుకుంట్లు తెలిపాడు. జీవితంలో ఏం విషయం జరిగినా అంతా మన మంచికే అనుకున్నట్లుగా తెలిపాడు. ఇది ఇలా ఉండగా.. కెప్టెన్ రోహిత్ శర్మ తనకి ప్రత్యేకంగా ఏమీ చెప్పలేదని చెప్పుకొచ్చాడు. ముఖ్యంగా సెలక్షన్స్ గురించి ఎక్కువగా ఆలోచించద్దని సూచిస్తూ.. నీ ప్రయత్నాన్ని మాత్రం ఆపొద్దని., అందుకోసం పెద్దగా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని చెప్పినట్లు తెలిపాడు.

# కొందరు ఆటగాళ్లపై వేటు వేయాలని భావిస్తున్న కావ్య మారన్



హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్


టోర్నీ ఆద్యంతం విజయాలతో హోరెత్తించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తుదిమెట్టుపై బోల్తా పడింది. ఫైనల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమిపాలై కప్‌ను చేజార్చుకుంది. కనీస పోటీ ఇవ్వకుండానే ప్రత్యర్థికి దాసోహమైంది. అయితే టైటిల్ పోరు మినహా మిగిలిన ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ చేసిన పోరాటం అద్వితీయం. క్రికెట్ ప్రపంచం ఉలిక్కిపడేలా, ప్రత్యర్థులు సలామ్ కొట్టేలా విధ్వంసం నెలకొల్పారు. రికార్డులను బ్రేక్ చేస్తూ చరిత్రను తిరగరాస్తూ పోరాడారు. అయితే ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఎన్నో సానుకూలాంశాలతో పాటు ప్రతికూలాంశాలు ఉన్నాయి. గత సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ పేలవ ప్రదర్శన చేసింది. 2023లో పాయింట్ల పట్టికలో అట్టడుగన నిలిచింది. ఆ తర్వాత కీలక ఆటగాళ్లను కొనుగోలు చేసి ఈ ఏడాది రన్నరప్‌గా నిలిచింది. అయితే విజేతగా నిలవడానికి జట్టును మరింత సానబెట్టేలా ఎస్ఆర్‌హెచ్ మేనేజ్మెంట్ భావిస్తుంది. ఫైనల్ ఓటమి బాధతో ఫ్రాంచైజీ కోఓనర్ కావ్య మారన్ కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో కొందరు ఆటగాళ్లపై వేటు వేయాలని భావిస్తున్నారు. జట్టుకు భారంగా ఉన్న ఆటగాళ్లను వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ సీజన్‌లో దారుణంగా విఫలమైన అబ్దుద్ సమద్‌పైనే తొలి వేటు పడనున్నట్లు తెలుస్తుంది. బెంగళూరు వేదికగా జరిగిన ఆర్సీబీ మ్యాచ్ మినహా ఒక్క మ్యాచ్‌లో కూడా చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. కీలక మ్యాచ్‌ల్లో తడబడ్డాడు. క్వాలిఫయిర్-1లో 16 పరుగులు, క్వాలిఫయిర్-2లో డకౌట్, ఫైనల్‌లో కేవలం నాలుగు పరుగులే చేశాడు. తుది జట్టు కూర్పులో ఇమడని ఆటగాళ్లను కూడా వదిలిపెట్టాలని ఫ్రాంచైజీ ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, ట్రావిస్ హెడ్ ఓపెనర్లుగా ఉండటంతో ఎక్కువగా అవకాశాలు దక్కని మయాంక్ అగర్వాల్‌కు సన్‌రైజర్స్ గుడ్‌బై చెప్పనుంది. అలాగే విదేశీ స్టార్ ప్లేయర్లు ఎయిడెన్ మార్క్‌రమ్, గ్లెన్ ఫిలిప్స్, మార్కో జేన్సన్, యువ క్రికెటర్లు అన్మోల్ ప్రీత్ సింగ్, సన్వీర్ సింగ్, ఉమ్రాన్ మాలిక్‌ను విడిలిపెట్టనున్నట్లు తెలుస్తోంది. అన్మోల్‌ప్రీత్, సన్వీర్ సింగ్‌కు తక్కువ అవకాశాలే ఇచ్చినప్పటికీ పేలవ ఆటతో నిరాశపరిచారు.

# హాట్ అందాల కోసం పరాగ్ తెగ వెతికాడు



హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్ ఐపీఎల్ 2024లో రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) ప్లేఆఫ్స్‌లో ఓడిన విషయం తెలిసిందే. ఆర్ఆర్ ప్లేఆఫ్స్‌కు చేరడంలో యువ ఆటగాడు రియాన్ పరాగ్ కీలక పాత్ర పోషించాడు. కీలక సమయంలో అద్భుత ఇన్నింగ్స్‌లతో జట్టుకు ఊహించని విజయాలు అందించాడు. 17వ సీజన్‌లో 14 ఇన్నింగ్స్‌ల్లో 52 సగటు, 149 స్ట్రైక్‌రేటుతో 573 పరుగులు చేశాడు. దాంతో అత్యధిక పరుగులు చేసిన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా నిలిచాడు. రియాన్ ఆటపై అందరూ ప్రశంసలు కురిపించారు. అయితే ఐపీఎల్ 2024 ముగిసి ఒక్క రోజు కాకముందే అతడు విమర్శల పాలయ్యాడు. రియాన్ యూట్యూబ్ సెర్చ్ హిస్టరీ అభ్యంతరకరమైన కంటెంట్‌తో ఉండడమే ఇందుకు కారణం సోమవారం 22 ఏళ్ల రియాన్ పరాగ్ లైవ్ స్ట్రీమింగ్‌కు వచ్చాడు. ఈ లైవ్ స్ట్రీమింగ్ సమయంలో అతడు యూట్యూబ్‌లో ఓ సాంగ్ కోసం సెర్చ్ చేశాడు. సెర్చ్ బాక్స్‌పై క్లిక్ చేయగానే.. సెర్చ్ హిస్టరీ కనిపించింది. అందులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ సారా అలీఖాన్, అనన్య పాండే పేర్లు కనిపించాయి. అయితే వారి పేర్ల పక్కనే హాట్ అని ఉండడమే ఇప్పుడు అతడు వార్తల్లో నిలవడానికి కారణమైంది. హీరోయిన్స్ హాట్ అందాల కోసం రియాన్ పరాగ్ సెర్చ్ చేశాడన్న మాట. యూట్యూబ్ సెర్చ్ హిస్టరీని రియాన్ పరాగ్ హైడ్ చేయకపోవడంతో.. అతడి పర్సనల్ హిస్టరీ కాస్త పబ్లిక్ అయింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'హీరోయిన్స్ హాట్ అందాల కోసం వెతికిన పరాగ్', 'పరాగ్ అన్న పెద్ద ఆటగాడే', 'హాట్ అందాల కోసం కుర్రోడు ఆరాటపడుతున్నాడే' అంటూ నెటిజెన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. రియాన్ వివాదాల్లో చిక్కుకోవడం ఇదే మొదటిసారి మాత్రం కాదు. ఇంతకముందు కూడా మైదానంలో వింత సెలెబ్రేషన్స్, సోషల్ మీడియాలో పోస్ట్‌లతో వివాదాల్లో చిక్కుకున్నాడు.

# బచ్చలమల్లిగా అల్లరి నరేశ్



హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్
'ఆ ఒక్కటీ అడక్కు' తర్వాత హీరో అల్లరి నరేష్ తన తదుపరి ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టారు. అల్లరి నరేష్ అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్' ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో.. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలను నిర్మించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ల్లరి నరేష్ మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో మ్యాసీ హెయిర్, గడ్డంతో ఈ ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నారు. నరేష్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌లో రిక్షా మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో బాణసంచా కాల్చడం, ఫెరోషియస్ దేవుళ్ల గెటప్‌లతో కూడిన కార్నివాల్‌ను గమనించవచ్చు. హై-వోల్టేజ్ ÷ట్ సీక్వెన్స్ అన్నట్లుగా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ చూస్తుంటే.. 'బచ్చల మల్లి' సినిమా ఇంటెన్స్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అనేది అర్థమవుతోంది. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. 'సీతా రామం' ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా.. 'మానాడు, రంగం, మట్టి కుస్తి' చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివోపీగా పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. ప్రస్తుతం ఈ సినిమా ఆర్‌ఎఫ్‌సిలో వేసిన సెట్‌లో హీరో ఎమోషనల్ జర్నీ 1990 బ్యాక్ డ్రాప్
తాలుకూ సన్నివేశాలను చిత్రీకరణ జరుపుకుంటోంది. ప్రొడక్షన్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు.

# చిరంజీవికి అరబ్ ఎమిరేట్స్ గోల్డెన్ వీసా



హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్
దేశంలో రెండు అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌ను అందకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను ఆయన అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో చిరు చేరారు. దీంతో ఆయనకు అభిమానులు శు భాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ వంటి స్టార్‌లకు గో÷-డలెన వీసాలను ఇచ్చారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో యు.వి క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్నారు. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌లను తీసుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషాచావ్లా, మీనాక్షి చౌదరి కూడా ఉన్నట్లు టాక్. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# గుణశేఖర్ కొత్త సినిమా యుఫోరియా !

హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్
గత సంవత్సరం 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమా తీసిన గుణశేఖర్ ఆ తరువాత మళ్ళీ ఇప్పుడు ఇంకొక సినిమా అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా పేరు 'యుఫోరియా' అని పెట్టారు, చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుంది అని కూడా ప్రకటించారు. అయితే ఈ సినిమా గురించిన ఇంకెటువంటి వివరాలు చెప్పలేదు. దర్శకుడు గుణశేఖర్ అంటే మామూలుగా వైవిధ్యమైన సినిమాలు తీస్తారు అని ప్రతీతి. 2015లో 'రుద్రమదేవి' అనే ఒక చారిత్రాత్మక సినిమా తీసిన గుణశేఖర్ చాలా కాలంపాటు ఎటువంటి సినిమాలు చెయ్యలేదు. సుమారు ఎనిమిదేళ్ల తరువాత 'శాకుంతలం' అనే ఒక పౌరాణిక సినిమాతో గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సమంత ఇందులో ప్రధాన పాత్ర అయిన శకుంతలగా కనిపించగా, దేవ్ మోహన్ అనే మలయాళం నటుడు దుష్యంతుడుగా వేశారు. దిల్ రాజు ఈ సినిమాకి నిర్మాతగా వ్యవహరించారు, ఈ సినిమా ఫ్లాప్ తో చాలా నష్టపోయారు అని కూడా అంటారు.ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలైంది. ఎంతటి పరాజయం అంటే, ఉదయం ఆట పడ్డాక, చాలా చోట్ల సాయంత్రానికి ఈ సినిమా చాలా సినిమా హాల్స్ లో తీసేసారు. అంతటి ఘోరంగా విఫలం అయింది ఈ సినిమా. ఇప్పుడు మళ్ళీ గుణశేఖర్ తన గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్ పై నీలిమ గుణ నిర్మాతగా



ఈ 'యూఫోరియా' అనే సినిమా ప్రకటించారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి అని ఆ ప్రకటనలో చెప్పారు. సినిమాలో నటించబోయే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# కృతిశెట్టితో కలసి..మనమే అంటున్న శర్వానంద్




హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్
టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న తాజా చిత్రం మనమే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ÷ూఠజీసలిజీ35గా తెరకెక్కుతోంది. కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి వెడ్డింగ్ సాంగ్ తప్పా తప్పా అప్‌డేట్ అందించారు మేకర్స్. హీరోహీరోయిన్లపై వచ్చే ఈ సాంగ్‌ను మే 30న లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్ సినిమాపై అంచనాలు పెంచుతోంది. నిరీక్షణ దాదాపు ముగిసింది. ఈ సీజన్ బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ మనమే జూన్ 7న విడుదల కానుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. మేకర్స్ లాంఛ్ చేసిన చినీసటె క్లా ఓజీనిజీప꠸÷ూ వీడియో సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మలయాళ కంపోజర్ హేశమ్ అబ్దుల్ వహబ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు ÷ూఠజీసలిజీ 36, ÷ూఠజీసలిజీ 37 సినిమాలు కూడా చేస్తున్నాడు. ÷ూఠజీసలిజీ 36కు అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. మాళవికా నాయర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుందని చెప్పారు.

# అరుదైన వ్యాధితో బాధపడుతున్న నటుడు ఫహాద్ ఫాసిల్

హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్
మాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న హీరోల్లో ఒకరు మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్. ఇటీవలే ఆవేశం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న పుష్ప ది రూల్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొత్తమంగళంలోని పీస్ వ్యాలీ పాఠశాల ప్రారంభోత్సవానికి ఫహద్ ఫాసిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు పునరావాసం కల్పించేందుకు తన సహకారం అందించాడు. ఈ సందర్భంగా తన మెంటల్ హెల్త్ గురించి ఫహద్ ఫాసిల్ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తనకు 41 ఏండ్ల వయసులో ఏడీహెచ్‌డీ అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ ఉన్నట్టు నిర్ధారణ అయిందని చెప్పాడు. ఇది మెదడు పనితీరుపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ సమస్య కారణంగా ఎక్కువగా శ్రద్ధ పెట్టలేకపోవడం, కొన్ని సందర్భాల్లో అతిగా ప్రవర్తించడం, తొందరంగా ఆవేశ పడటం లాంటివి తనలో గమనించానని చెప్పాడు.
' ఫహద్ ఫాసిల్ పాఠశాల ఆవరణలో నుంచి వెళుతున్నప్పుడు జబ్బును నయం చేయడం సులభమా అని ఆయనను అడిగాం. ఇది బాల్యంలో నిర్ధారణ అయితే అది సాధ్యమేనన్నారు. 41 ఏళ్ళ వయసులో నిర్ధారణ అయితే అది నయం అవుతుందా అని అడిగితే అప్పుడే తనకు వ్యాధి ఉన్నట్లు వైద్యపరంగా నిర్ధారణ అయిందని చెప్పాడని' స్థానిక మీడియా ఓ కథనంలో రాసుకొచ్చింది. అజాగ్రత్త, హైపర్ యాక్టివిటీ, హైపర్ ఫోకస్, ఇంపల్సివిటీ (ఆకస్మిక నిర్ణయాలు తీసుకోవడం) లక్షణాలు ఏడీహెచ్‌డీ సమస్య ఉన్న వారిలో ప్రధానంగా కనిపిస్తాయి. ఈ పరిస్థితి ఉన్నవారు ఎక్కువగా భిన్నమైన రీతిలో ఆలోచిస్తుంటారు. తమకు ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు గతంలో కూడా చాలా మంది నటీనటులు చెప్పారు. ౦ఆఊఆ రుగ్మత అనేది సాధారణంగా పిల్లలలో గుర్తించబడిన మానసిక రుగ్మతలలో ఒకటి. ఓ వ్యక్తి ఏడీహెచ్‌డీ ఎలా వస్తుందని చెప్పేందుకు నిర్థిష్ట కారణాలేమి లేవు. ఈ రుగ్మతను దూరం చేసేందుకు థెరపీ, మందులు, మానసిక వైద్య నిపుణులను సంప్రదిండటం చేయాల్సి ఉంటుంది.



# ఎన్నికల ప్రక్రియను సంస్కరించాల్సిందే !

హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్

సుదీర్ఘంగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ..అదేపనిగా పలురకాల ఎన్నికలు..వేలాదికోట్ల రూపాయాల దుర్వినియోగం ప్రస్తుతం చూస్తున్నాం. ఇంతగా దేశమంతా ఎన్నికల కోసమే కసరత్తు జరిగితే అభివృద్ది ఎలా జరుగుతుంది. ఇలా చూస్తూపోతే..ఎన్నికలు జరుపుకుంటూ పోతే ఇంకేన్నళ్లయినా నవభారతం ఎక్కడ సాధ్యం అవుతుంది. ఎక్కడ నిరుద్యోగం పోతుంది. ఎక్కడ ఆకటి చావులు పోతాయి. ఎక్కడ అభివృద్ది సాగుతుంది. ఇది ప్రజలు ఆలోచించాలి. రాజకీయ నాయకులు వారి అసవరాల కోసం ఎన్నికల జమానాల ను సృష్టిస్తున్నారు. వారి స్వార్థం కోసం వరుస ఎన్నికలు కోరుకుంటున్నారు. ఈ తతంగం ఇక ఆగిపోతే తప్ప దేశానికి మరోమార్గం లేదు. అందుకు జమిలి ఎన్నికల నిర్వహణ తొలి అడుగుగా భావించాలి. ఎందుకంటే అదేపనిగా ఎన్నికలు జరగడం సరికాదు. తెలంగాణనే తీసుకుంటే నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు మేలో అంటే ఆరునెలల వ్యవధిలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. వారం రోజుల వ్యవధిలో ఓ ఎమ్మెల్సీ ఎన్నికకు ఉప ఎన్నిక జరిగింది. అలాగే అంతకుముందే పాలమూరులో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అలా కాకుండా ఒకే దఫాలో ఎన్నికలు జరిగితే గందరగోళం ఉండేది కాదు. ప్రభుత్వాలు కూడా తమ పనులను సజావుగా చేసుకునే వీలు కలుగుతుంది. ఎన్నికల కోడ్‌తో కేబినేట్ భేటీ కూడా నిర్వహించుకోలేని దౌర్భాగ్యం చూశాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మార్చి 16న మొదలైంది. ఎన్నికల కమిషన్ 18వ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ 70 రోజుల కిందట ప్రకటించగా శనివారం ఆరో దశ పోలింగ్ ముగిసింది. చివరి ఏడో దశ పోలింగ్ జూన్ 1న ముగిస్తే రెండు రోజుల తర్వాత 4వ తేదీ ఉదయం ఓట్ల లెక్కింపు మొదలై దాదాపు అదే రోజు ఫలితాలన్నీ వెలువడతాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ జూన్ 4 వరకూ కొనసాగుతుంది. అంటే అప్పటి వరకు ప్రభుత్వాలు స్వేచ్ఛగా పనిచేయడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. దేశంలో 142 కోట్లకు పైగా జనాభా ఉంటే, 97 కోట్ల మందికి పైగా ఓటర్లున్నారు. అయితే సాధారణ ఎన్నికల పక్రియ రెండున్నర నెలలకు పైగా సాగడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గట్టిదని ప్రచారం చేసుకునేందుకు మాత్రమే పనికి వస్తుంది. మండు వేసవిలో జనం ఓట్లు వేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. అలాగే ఇంత సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రక్రియ సాగడం వల్ల కొత్త కార్యక్రమాలు ప్రకటించకుండా, ప్రారంభించకుండా ఎన్నికల కోడ్




అడ్డంకిగా మారడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేర్కొన్న భారత్‌లో ఇంత సుదీర్ఘ ప్రక్రియ అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎన్నికల బందోబస్తుకు వెళ్లే సాయుధ బలగాల తరలింపు, సిబ్బందిని తరలించడం వంటి పనుల కోసం ఏడు దశలకు పైగా పోలింగ్‌తో ఇంతటి సుదీర్ఘ పక్రియను అమలు చేయక తప్పడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం చెబుతోంది. డిజిటల్ యుగంలో కూడా దాదాపు 80 రోజులకు పైగా సాగే ఈ ఎన్నికలతంతు కారణంగా అనేక సమస్యలు వచ్చి పడుతున్నాయి. ఇంతటితో ఇది ఆగిపోవడం లేదు. మళ్లీ మళ్లీ అనేకానేక ఎన్నికలు వస్తూనే ఉంటాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం ప్రతి లీప్ సంవత్సరం నవంబర్ మాసంలో మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున అక్కడి అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సజావుగా ఈ ప్రక్రియ పద్దతి ప్రకారం సాగుతోంది. అలాంటి పద్దతినే మనం అవలంబించాలి. వరుసగా ఎన్నికలను నిరోధించి దేశవ్యాప్తం ప్రతి ఐదేళ్లకు ఓ మారు ఎన్నికలు జరిగేలా ఓ రోజును నిర్ణయించాలి. అందుకు లనుగుణంగా చట్టం చేయాలి. దానిని తూచ తప్పకుండా పాటించచేలా విధాన రూపకల్పన జరగాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలోపటిష్టమైన పద్దతికి, కొన్ని విలువలకు

ఇవి అద్దం పడుతున్నాయి. ఎన్నికల ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ అయిన ఓట్ల లెక్కింపు పోలింగ్ రోజున ఆ పక్రియ ముగిసిన వెంటనే అమెరికాలో మొదలవుతుంది. అమెరికాలోనే కాదు, అనేక ఐరోపా, ఆసియా దేశాల్లో కూడా ఇదే పద్ధతిని పార్లమెంటు, అధ్యక్ష ఎన్నికల్లో పాటిస్తున్నారు. మనకేమో మొదటి దశ పోలింగ్ ముగిసిన 45 రోజులకు ఫలితాలు వెలువడతాయి. ఇదంతా ఎందుకంటే మనమంతా కేవలం ఎన్నికలకే పరిమితం కారాదని గుర్తించాలి. ఇదంతా కేవలం రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా మార్చుకున్న ప్రక్రియగా గుర్తించాలి. ఇలాంటి ప్రక్రి వల్ల కలుగుతున్న నష్టాలను చర్చించాలి.ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మున్ముందు స్థానిక ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇలా వరుస ఎన్నికలతో ఖజానాపై భారం పడనుంది. ఇదంతా ప్రజలు కట్టిన డబ్బుల నుంచే వసూలు చేస్తారని తెలుసు. అలాగే రెండుచోట్లా పోటీచేయడం..ఓ చోట రాజీనామా చేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ఎమ్మెల్సీగా గెలిచిన వారు ఎమ్మెల్యేకో, ఎంపికో పోటీ చేయడం, ఉన్న పదవికి రాజీనామా చేయడం, అక్కడ మళ్లీ ఎన్నిక నిర్వహించడం, దానికి మళ్లీ డబ్బులు తగలెయ్యడం కూడా అవసరమా అన్నది కూడా చర్చించాలి. కెసిఆర్ మరోమారు అధికారం నిలుపుకోవడానికి ఆరు నెలల ముందే అసెంబ్లీని రద్దు చేశారు. దీంతో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు వేర్వేరుగా ఎన్నికలు జరపాల్సి వచ్చింది. కేవలం కెసిఆర్ స్వార్థం కోసం తెలంగాణ ప్రజలు రెండుసార్లు ఓటేయాల్సి వచ్చింది. రెండుసార్లు ఖర్చులు భరించాల్సి వచ్చింది. ఇలా చేయాల్సి వచ్చినప్పుడు ఖర్చును ఎవరు భరించాలి అన్నది కూడా చర్చించాలి. జనగామ ఎమ్మెల్యే పదవి కోసం పల్లా రాజేశ్వర రెడ్డి ఎమ్మెల్సీగా రాజీనామా చేశారు. ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఖర్చును ప్రజలు ఎందుకు భరించాలో చర్చించాలి. రెండుచోట్ల పోటీ చేయడం, రాజీనామాలు చేయడం, వంటివన్నీ రాజకీయ నాయకుల ఖాతాలో వేయాలి. వారే ఖర్చులను భరించేలా చట్టం చేయాలి. అప్పుడే ఇలాంటి విపరీత పరిణామాలు సాగవు. రాహుల్ గాంధీ ఇప్పుడు రెండుచోట్లా పోటీ చేస్తున్నారు. అంతకు ముందు మోడీ, కెసిఆర్ కూడా రెండుచోట్లా పోటీ చేశారు. ఇవన్నీ ప్రజలపై భారం మోపేవే. ఇలాంటి దౌర్భాగ్యాలను అరికట్టాలి. ఇవన్నీ చూశాక అయినా జమిలి ఎన్నికలు ఎందుకో ఇప్పుడు చర్చించాలి. ఇలాంటి అనేకానేకంగా వచ్చిన సందర్భాలను చర్చించాలి. అప్పుడే మనకు రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఎన్నిమార్లయినా ఎన్నికలకు వెళ్లాలన్న కుట్రలు ఛేదించాలి. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలి. అప్పుడే మన ఖజానాపై వేలకోట్ల భారం తప్పుతుంది.

# ఎవరికి ఎన్ని సీట్లు..ఎవరు విజేతలు

- **ఏడు దశల పోలింగ్‌తో ఉత్కంఠలో నేతలు**
- **ఎవరికి వారే సొంత విశ్లేషణలు..**

న్యూఢిల్లీ,మే28((అక్షరం న్యూస్

బీజేపీకి సొంతంగా మెజారిటీ వస్తుందా? రాదా? అనే ఎడతెగని చర్చ ఇప్పుడు దేశవ్‌ఆయప్తంగా సాగుతోంది. ఇండియా కూటమిదే అధికారం అని ఆ కూటమి అనుకూల ప్రజలు, నాయకుల, మీడియా ఘోషిస్తోంది. మరోదశ జూన్ 1న ఎన్నిక పూర్తయితే 4న కౌంటింగ్‌తో విజేతలు ఎవరు, పరాజితులు ఎవరన్నది తేలనుంది. ఈ క్రమంలో జాతీయ ప్రధాన స్రవంతి న్యూస్ టెలివిజన్ చానళ్ల నుంచి ప్రాంతీయ వార్తా చానళ్ల వరకూ, ఇంకా వందలాది యూట్యూబ్ చానళ్ల వరకూ అన్నదశల పోలింగ్ పూర్తికాక ముందునుంచే పార్లమెంటు ఎన్నికల ఫలితాలపై చర్చోపచర్చలు, అంచనాలు, విశ్లేషణలు చేస్తున్నాయి. ఇప్పుడు కేంద్రంలో సొంత మెజారిటీతో ఎన్డీయేకు నాయకత్వం వహిస్తున్న బీజేపీ వరుసగా మూడోసారి కూడా సాధారణ మెజారిటీకి అవసరమైన 272 స్థానాలు దక్కించుకుంటుందా అన్న చర్చ మరోవైపు సాగుతోంది. సొంత మెజారిటీ రాకుంటే తన కూటమిలో భాగస్వాములైన జేడీయూ, జేడీఎస్, ఎల్జేపీ, ఎన్సీపీ, శివసేన చీలికవర్గాల మద్దతుతో బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేయక తప్పదనే సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు ప్రశాంత్ కిశోర్, యోగేంద్ర యాదవ్ లాంటి అంచనాకర్తలు మోడీకి పూర్తి మెజార్టీ వస్తుందని చెబుతున్నారు. వివిధ టీవీ చానళ్లు చర్చల మీద చర్చలు జరిపిస్తూ ఎన్నికల నిపుణులతో అంచనాలను చెప్పించడం ద్వారా ప్రజల మూడ్ ఇదేనంటే ప్రచారం చేసుకుం టున్నాయి. 2004, 2009 ఎన్నికల్లో వరుసగా మెజారిటీ సీట్లు సాధించిన యూపీఏ పదేండ్లు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీకి ఆ ఎన్నికల్లో వచ్చినవి వరుసగా 145, 206 లోక్‌సభ సీట్లే. అనూహ్యారీతిలో బీజేపీ 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో సాధారణ మెజారిటీకి అవసరమైన సీట్ల కంటే కాస్త ఎక్కువే అంటే 282, 303 స్థానాలు సంపాదించడంతో దేశంలో తిరుగులేని ఆధిపత్యానికి తెరతీసింది. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం 1984 డిసెంబర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 415 సీట్లతో భారీ మెజారిటీ సాధించింది. ఆ తర్వాత వరుసగా 1989, 1991, 1996, 1989, 1999, 2004, 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీకి మ్యాజిక్ ఫిగర్‌గా పరిగణించే 272 స్థానాలు రాలేదు. కిందటి రెండు లోక్‌సభ ఎన్నికల్లో త్రిశంకు లోక్‌సభకు అవకాశం లేకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఈసారి హంగ్ తప్పదన్న చర్చను ఇండియా కూటమి నుంచే





ప్రారంభించారు. బీజేపీ చచ్చీచెడీ సింపుల్ మెజారిటీ సాధిస్తుందని కొందరు, 180 సీట్లు దాటవని మరికొందరు చెబుతున్నారు.ఇప్పుడు మీడియాలో, బయటా ఇవి ఆసక్తికర అంశాలుగా మారాయి. ఎలక్షన్ కన్సల్టింగ్ సంస్థ ఐపాక్ మాజీ అధినేత ప్రశాంత్ కిశోర్ ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 లేదా 370కి మించి సీట్లు రావడం అసాధ్యమంటూనే సాధారణ మెజారిటీ ఈ పార్టీ ఖాయంగా సాధిస్తుందని జోస్యం చెప్తున్నారు.బీజేపీ సాధించే పార్లమెంటు సీట్లపై ఇలా అంచనాలు సాగుతుంటే, ప్రధాన ప్రతిపక్ష హోదా కిందటి రెండు ఎన్నికల్లో దక్కించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ఇండియా కూటమిదే అధికారమని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. బీజేపీకి కిందటి రెండు ఎన్నికల్లో వచ్చిన విధంగా సొంతంగా మెజారిటీ 2024లో రాదని, అయితే తన ఎన్డీయే మిత్రపక్షాలకు వచ్చిన సీట్లతో బీజేపీకి వచ్చిన స్థానాలను కలిపితే సాధారణ మెజారిటీకి అవసరమైన బలం సమకూరు తుందని యోగేంద్ర అంచనా వేశారు. అలాగే, ఎవరూ జోస్యం చెప్పడానికి సాహసం చేయని రీతిలో ఆయన ఈసారి కాంగ్రెస్ పార్టీకి 85 నుంచి వంద సీట్లు వస్తాయని, 'ఇండియా' కూటమి పార్టీలకు వచ్చే సీట్లు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ఏ మాత్రం సరిపోవని కూడా అంచనా వేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా 'సెంచరీ' చేసే అవకాశం లేదని, ఈ పార్టీ అగ్రనేత అసలు లక్ష్యం తన బలం 52ను 70 సీట్లుకు పెంచుకోవడమేనని అనేక మంది రాజకీయ పండితులు సాధికారికంగా చెప్తున్నారు. ఏదేమైనా, దాదాపు రెండున్నర నెలల సుదీర్ఘ జాతీయ ఎన్నికల పక్రియ కారణంగా అనేక మంది ఎన్నికల నిపుణులు, విశ్లేషకులు తగినన్ని సంఖ్యా వివరాల ఆసరా లేకుండానే తమ అంచనాలు ప్రచారంలో పెట్టుకోవడానికి అవకాశం వచ్చింది. ఇకపోతే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే భారత్‌లో ఆ ప్రజాస్వామ్య పక్రియలో అతి కీలకమైన పోలింగ్ సమాచారాన్ని వెల్లడించడంలో ఇసి ఇలా మీనమేషాలు లెక్కించడం దేశ ప్రతిష్టకు కూడా భంగకరం. ఓటింగ్ శాతం వివరాలను వెల్లడించడానికి తొలి దశ పోలింగ్ ముగిశాక 11 రోజులు, రెండో దశ పూర్తయ్యాక నాలుగు రోజులూ పట్టడం విస్తుగొలుపుతోంది. అంతేగాక పోలింగ్ ముగిసిన తరువాత ప్రకటించిన దానికంటె నాలుగైదు శాతం అధికంగా జరిగిందని తుది ఓటింగ్

వివరాలు వెల్లడించడం సందేహాలను మరింత పెంచుతోంది. ఇసి డేటా విశ్వసనీయతపైనే నీలినీడలు ముసురుకుంటున్న పరిస్థితి. గత ఎన్నికలన్నిటా పోలింగ్ ముగిసిన 24 గంటల్లోనే తుది వివరాలు వెల్లడించిన కమిషన్ ఈ ఆధునిక ఇంటర్నెట్ యుగంలో ఇంత ఆలస్యం ఎందుకు చేస్తోందన్నది ఎవరికీ అంతుపట్టడం లేదు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన 48 గంటల్లోగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలను ఇసి తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, దీనిపై ఇసికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్, కామన్ కాజ్ సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. మొదటి, రెండవ విడత పోలింగ్ ముగిసిన తర్వాత ఇసి వెల్లడించిన పోలింగ్ శాతం కంటే ఆ తర్వాత విడుదల చేసిన ఓటింగ్ శాతం 5-6శాతం ఎక్కువగా ఉన్నదని వచ్చిన ఆరోపణలను ఇక్కడ ఎలా విశ్లేషించాలన్నదే సమస్య. ఓటింగ్ వివరాల వెల్లడిపై ఇసిని ఆదేశించలేమని సర్వోన్నత న్యాయస్థానం సైతం చేతులెత్తేయడం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ క్రమంలో సుదీర్ఘకాలం పాటు ఎన్నికల కారణంగా ఎవరికి వారు సొంత అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అడ్డదారులే

- **తన అధికారం కోసం ప్రజల ఆకాంక్షలు బలి**
- **ప్రజల ఉద్యమంతో అధికారం..వారినే అణచివేసిన వైనం**
- **కెసిఆర్ అండ్ కో తప్పలకు శిక్షలు పడితేనే ప్రజల్లో విశ్వాసం**



హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ళవుతున్నది. పదేళ్ళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిందేమిటి? జరిగిన పరిణామాలేమిటి అన్నది గమనిస్తే..కెసిఆర్‌కు అధికారం కోసం ప్రజలు త్యాగం చేశారు. తన అధికారం కోసం కెసిఆర్ ప్రజలను బలిచేశారని విశ్లేషించుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమాలు, ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజలు, వారి ఆశలు గల్లంతయ్యాయి. ఓ కుటుంబం స్వార్థం కోసం ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఏర్పడినప్పటి ఉత్సాహం, సంతోషం అన్ని వర్గాలకు ఎన్నో ఆశలు కల్పించింది. అయితే టిఆర్ఎస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కరిమింగిన వెలగపండులా మారి ప్రజలను మోసం చేసింది. చేపల పెంపకం, గొర్రెల పెంపకం వంటి పథకాలతో కులాలవారీగా కులవృత్తుల అభివృద్ధి పేరుతో చేసిన మోసం అంతా ఇంతాకాదు. విద్యావంతులకు ఉపాధి కల్పించలేకపోయారు. పదేళ్ళలో విద్యావంతులు, నిరుద్యోగులు ముప్పై లక్షలు పెరిగారు. నూతన ఉద్యోగాల కల్పనతో కనీసం 5 లక్షల మంది విద్యా వంతులకు ఉపాధి కల్పించడం సాధ్యమే అయినా దానిని పక్కన పెట్టి వారిని మోసం చేశారు. ఉద్యోగం దొరికితే పెళ్లి చేసుకుంటామని లక్షలాది మంది పెళ్లిళ్లు వాయిదాలు వేసుకున్నారు. భూమి లేనివారికి మూడు ఎకరాల భూమి కొని ఇస్తామని చెప్పి అలా చెప్పలేదని కెసిఆర్ స్వయంగా బుకాయించారు. మామూలుగా ప్రభుత్వం నడిపినప్పటికీ ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడం జరిగింది. తెలంగాణలోని కోటి కుటుంబాలపై గత పదేళ్ళలో గత ప్రభుత్వం ఆరు లక్షల చొప్పున అప్పు మీద వేసింది. దీనికి కట్టే కిస్తులు, వడ్డీ బిసి, ఎస్సి, ఎస్‌టి వర్గాలకు కేటాయించిన బ్జడెట్‌కన్నా ఎక్కువైపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగంలోకి రాకుండానే అసలు, వడ్డీలు కట్టవలసి వస్తున్నది. డబుల్ ఇళ్ల పేరుతో దగా చేశారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎవరిని కలవాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి గత ప్రభుత్వంలో కొనసాగింది. మంత్రులకు, ఎంఎల్‌ఎలకు అధికారాలు ఇవ్వలేదు. ముఖ్యమంత్రి ఎవ్వరికీ అందుబాటులో లేకుండా పోయారు. అలా పరిపాలన కుంటుపడింది. సెక్రటేరియేట్‌కు రాని ముఖ్యమంత్రిగా కెసిఆర్ భారత దేశంలోనే పేరు తెచ్చుకున్నారు. అన్నింటికి మించి అధికారం కోసం అడ్డదారులు తొక్కారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యవస్తను దెబ్బతీసారు. అయినా బుద్ధి కలగడం లేదు. తప్పులను ఒప్పుకోవడం లేదు.

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్రూవర్ గా మారిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్ల పై నిఘా పెట్టినట్లు ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా యజమానులకు కూడా వదల్లేదని తెలిపారు. కీలక ఛానళ్ల యజమానుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని టా÷-గ్గ్ర÷ట్ చేసినట్లు ఇదివరకే ప్రణీత్ రావు తెలిపాడు. ఇప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో వివాదాలున్న శంబీపూర్ రాజుపై, కడియం శ్రీహరితో ఉన్న రాజయ్య విభేదాలపై నిఘా పెట్టామని తెలిపాడు. తాండూరు ఎమ్మెల్యేతో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులకు ఉన్న విభేదాలపైనా ఓ కన్నేసి ఉంచినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపైనా నిఘా పెట్టామన్నారు. అప్పటి బీఎస్పీ నేత ప్రవీణ్‌కుమార్, తీగల కృష్ణారెడ్డి, తీన్మార్ మల్లన్న ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు ఒప్పుకున్నారు.

వారితో పాటు కాంగ్రెస్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి, సరిత తిరుపతయ్యపై నిఘా పెట్టామన్నారు. జువ్వాడి నర్సింగరావు, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు ఈటల రాజేందర్, బండి సంజయ్, ఎంపీ అరవింద్ ఫాలోవర్ల ఫోన్లపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ పేర్కొన్నాడు. కొందరు మీడియా యజమానుల వాట్సప్, స్నాప్‌చాట్‌లో మాట్లాడిన వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ప్రొటోకాల్ డేటా రికార్డులను ప్రణీత్‌రావు విశ్లేషించారని రాధాకిషన్‌రావు అంగీకరించారు.కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు అంతే కాకుండా బీఎల్ సంతోష్ ని అరెస్ట్ కనుక చేస్తే తన కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించవచ్చు అని అప్పటి సీఎం కేసీఆర్ భావించారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో కెసిఆర్ సాధించిన విజయాలు ఇవే. ఆయన అధికార దాహానికి ప్రజలు, నేతలు బలయ్యారు. తెలంగాణ ఆగమయ్యింది. అప్పులకుప్పగా మారింది. దీనికి ఆయన మూల్యం చెల్లించుకోవాల్సిందే. చేసని పత్పులపై శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు ఉంటేనే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు నమ్ముతారు.

## ఎవరు అధికారం చేపట్టినా.. అప్పల స్వాగతమే

- **ఆర్థిక క్రమశిక్షణ పాటించకుంటే అధోగతే**

హైదరాబాద్,మే28(అక్షరం న్యూస్

ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్రంలో అధికారంలోకి ఎవరొచ్చినా ఆర్థికంగా కష్టకాలం తప్పదన్న అభిప్రాయం అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది. దాదాపు 9 లక్షల కోట్ల వరకు అప్పులు చేసినట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణలో కెసిఆర్‌ను మించి, ఎపిలో జగన్ అప్పులు చేశారు. డబ్బుల పందేరమే అభివృద్దిగా నమ్మబలికారు. కొత్తగా వచ్చే ప్రభుత్వం పాలనను కొనసాగించేం దుకు ఇప్పుడు చేస్తున్న అప్పుల కంటే మరింత ఎక్కువగా చేయాల్సివస్తుందని వారు అంటున్నారు. ప్రస్తుతం ఏటా రూ.80 వేల కోట్ల నుండి రూ.90 వేల కోట్ల వరకు అప్పు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజా ఎన్నికల్లో గెలుపుకోసం పోటీ పడి హామీలు ఇవ్వడంతో ఈ రుణం ఏ మూలకూ చాలని పరిస్థితి నెలకొంది. ఆ హామీలను అమలు చేయాలంటే ఏటా మరో రూ.50 వేలకోట్ల వరకు ఖర్చవుతుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో అదనపు ఆదాయం సమకూరకపోతే ఆ మొత్తాన్ని కూడా రుణాల ద్వారానే సమీకరించుకోవాల్సి ఉంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ప్రతియేటా 10 నుంచి 15 శాతం వృద్ధితో బ్జడెట్‌ను ప్రతిపాదిస్తున్నారు. 2024-25 బ్జడెట్‌ను కూడా రూ.2.80 లక్షల కోట్లకు దగ్గరగా తీసుకువచ్చారు. రానున్న పరిస్థితుల్లో జూన్. జూలైల్లో ప్రవేశపెట్టనున్న వార్షిక బ్జడెట్ మూడు లక్షల కోట్ల రూపాయలకు కూడా చేరిపోతుందన్న భావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం పోటీ పడటం సాధారణంగా చూస్తాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితి నెలకొంది. ఆత్మగౌరవ నినాదంతో పురుడుపోసుకున్న తెలుగుదేశం పార్టీతో పాటు, అధికార వైసిపి కూడా రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్న తీరు దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఈ రెండు పార్టీలు విడుదల చేసిన మ్యానిఫెస్టోలే దీనికి నిదర్శనం. ఎన్నికల ప్రచారంలో పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటూ, వ్యక్తిగత దూషణలకు కూడా వెనకాడని ఈ పార్టీలు కేంద్రంతో పోరాడి రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవడంలో మాత్రం దొందూ దొందేగా వ్యవహరిస్తున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అట్టహాసంగా విడుదల చేసిన వైసిపి మ్యానిఫెస్టోలో ఏ అంశాలనైతే విస్మరించారో, అవే అంశాలు బిజెపి, టిడిపి, జనసేన కూటమి నాయకులు మంగళవారం విడుదల చేసిన కూటమి మ్యానిఫెస్టోలోనూ కనిపించకపోవడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఉద్దేశ్యపూర్వకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే! భావి తరాలకు తీరని అన్యాయం చేయడమే! ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడం అభివృద్ధికి ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 28 (అక్షరం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఐఎం) రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 8, 9 ,10 వ తేదీల్లో వేములవాడ పట్టణ కేంద్రంలో జరుగుతున్నాయని ఇట్టి క్లాసులను జయప్రదం చేయాలని మంగళవారం రోజున వేములవాడలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో ప్రజలు, రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ పేద ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న సిపిఎం పార్టీ నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లాలోని ఎంపిక చేయబడిన కార్యకర్తలు హాజరవుతారని ఇట్టి రాజకీయ శిక్షణ తరగతులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించి భవిష్యత్తులో సిపిఎం పార్టీ నిర్వహించే కార్యక్రమాలపై ప్రణాళిక రూపొందించుకొని ఉద్యమాలకు దిక్సూచిగా ఈ క్లాసులు ఉపయోగపడతాయని దీనిని రైతులు, కార్మికులు ప్రజలందరూ జయప్రదానికే కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లారపు ప్రశాంత్, నాయకులు ఎలిగేటి రాజశేఖర్ ,గుర్రం అశోక్, చిర్ర వేణు, శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి మే 28 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో స్వర్గీయ నందమూరి తారక రామారావు102 వ శతజయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజన్న ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఘనంగా ఉత్సవాలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉప్పు రాజన్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,తెలుగువారి ఆత్మగౌరవం ,తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ,శ్రీ నందమూరి తారకరామారావు జయంతిని అశేష అభిమానుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నగారు సినీ రంగంలోనే కాకుండా పేద ప్రజల సంక్షేమం కోసం ,పేద ప్రజలకు సేవ చేయాలనే తపనతో ఆ రోజుల్లో రాజకీయ రంగంలో అడుగుపెట్టి సమాజమే దేవాలయం -ప్రజలే నా దేవుల్లు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, తొమ్మిది నెలల కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు .తన తుది శ్వాస వరకు ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజాసేవకే అంకితమై తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవ అన్నగారు శ్రీ ఎన్టీఆర్ గారికి భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో అభిమానులు మాజీ జెడ్పిటిసి శ్రీ బాలసాని సురేష్ గౌడ్, గోపగోని సారయ్య గౌడ్ ,సయ్యద్ మస్రత్ ,బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, అక్కపాక తిరుపతి, దొడ్డుపల్లి జగదీష్, మసూద్ ,శ్రీపతి ప్రభాకర్ ,ప్రదీప్ , నాగుల ఓదెలు ,ఉప్పు, రాంచందర్, కొంతం సురేష్, సాయిలు, గట్టయ్య ,ఆసిఫ్ , అశోకు, శ్రీని వాసు,సలీం, తాళ్ల కళ్యాణ్ , రవి గార్లు అభిమానులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్



**పెద్దపల్లి రూరల్ మే 28అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజ నిర్వహించి, అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో గౌడ కులస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి..

**- వ్యవసాయ విస్తరణ అధికారి అనూష**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 28 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రురల్ మండలం లోని మర్రిపల్లి మరియు నాగయపల్లి గ్రామ రైతులు వానాకాల విత్తనం కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశం పైన మర్రిపల్లి మరియు నాగయ్య పల్లి గ్రామపంచాయతీల వద్ద రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి చేని అనూష అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .ఆమె మాట్లాడుతూ రైతులు అదికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగొలుచేయాలని లూజ్ విత్తనాలు కొనుగోలు చేయకూడదు అని రైతులకు సూచించడం జరిగింది అలాగే విత్తన పంట కాలం పూర్తి అయ్యేవరకు విత్తనాలు కొనుగోలు రసీదును భద్రపరుచుకోవాలని సూచించడం జరిగింది మరియు ఆయిల్ ఫాం పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది మరియు ఆయిల్ ఫాం పంట సాగు చేయుటకు ప్రభుత్వం అందించే రాయితీల గురించి కూడా రైతులకు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నాగాయిపల్లి మాజీ సర్పంచ్ తంపుల సుమన్ , రైతులు జాగీరు సురేష్ లక్కం తిరుపతి, తోట్ల మహేష్ మరియు మనుపటి నర్సయ్య,తిరుపతి, పర్శరములు ,పండుగు రాజయ్య జంగం చంద్రమౌళి చెట్టిపల్లి నరేశ్ గౌడుగు దేవయ్య,సుంక మల్లేశం,గోపు మల్లేశం, ,తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేశారు, తాగు నీటిని మరిచారు...

**మహబూబాబాద్ /గార్ల /మే 28/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,గార్ల మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని జవహర్ లాల్ నెహ్రూ సెంటర్ పరిధిలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. మంగళవారం చలివేంద్రాన్ని చూసినట్లయితే ఏర్పాటుచేసిన రెండు కుండలలో తాగునీరుని మాత్రం నింపలేదు. దీంతో దహర్తిని తీర్చుకోవడానికి విచ్చేసిన ప్రజలు వెనుతిరిగి పోతున్నారు. స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది మంచినీటిని వేసవి కాలం మొత్తం,నిత్యం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు.




# రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి

**- నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలి...**
**- ఎరువులు పూర్తి స్థాయిలో సబ్సిడీపై అందించాలి...**
**- ప్రతి రైతుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలి...**
**- నకిలీ విత్తనాలు తయారు చేసే వారిపై పిడియాక్ట్ నమోదు చేయాలి...**



**మహబూబాబాద్ /గార్ల /మే 28/అక్షరం న్యూస్:** వర్షాకాలం సీజన్ లో రైతులకు నాణ్యమైన పత్తి, మిర్చి, వరి విత్తనాలు అందించాలని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ ఐ కే ఎమ్ ఎస్ )మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జి. సక్రు డిమాండ్ చేశారు. సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేస్తూ గార్ల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్ కు డిమాడ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏ ఐ కే ఎమ్ ఎస్ ఆధ్వర్యంలో సమర్పించారు. అనంతరం ఏ ఐ కే ఎమ్ ఎస్ జిల్లా కార్యదర్శి జి. సక్రు మాట్లాడుతూ, వ్యవసాయ సీజన్ ప్రారంభంలో రాష్ట్రంలో నకిలీ విత్తనాలు వచ్చే అవకాశాలు ఉన్నందున, రైతులు నష్టపోకుండా, మోసపోకుండా జాగ్రత్తలు పాటించాలి కోరారు. నకిలీ విత్తనాలు తయారు చేసి విక్రయించే వారిపై పిడియాక్ట్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాపితంగా రైతులకు సబ్సిడీ పై ఎరువులు, విత్తనాలు అందించి, బ్యాంకుల ద్వారా రుణాలు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. జూన్ నెల లోపే పాత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీ పైన దళిత, గిరిజన సన్న, చిన్నకారు రైతాంగానికి ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఏకకాలంలోనే రెండు లక్షల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చి ఆదుకోవాలని, పకృతి విలయతాండవం చేసి వడగండ్ల వర్షంతో నష్టపోయిన మామిడి రైతులను, వరి ధాన్యం తడిసి నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐకేఎంఎస్ గార్ల మండల కార్యదర్శి ఎం వీరభద్రం, మండల నాయకులు వి సక్రు, ఎం. మాన్య,సిద్దబోయిన మంగయ్య, బి. ప్రసాద్,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ రక్షకబట నిలయం పరిధిలో దోస్తీ మీట్-2024 ముగింపు వేడుకలు





**- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ నెల 23 వ తేదీ న ప్రారంభమైన దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ పోటీలు**
**- యువత దేశానికి మార్గ నిర్దేశకులు -వేములవాడ డి ఎస్పీ - నాగేంద్ర చారీ.**
**- కబడ్డీ ప్రథమ స్థానం చెక్కపల్లి, ద్వితీయ స్థానం నూకలమర్రి, వాలీ బల్ ప్రథమ స్థానం నూకల మర్రి, ద్వితీయ స్థానం మర్రిపల్లి గ్రామాలు**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 28 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నూకలమర్రి హై స్కూల్ లో ఈ నెల 23 వ తేదీ న ప్రారంభం అయిన దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను ముఖ్య అతిధిగా హాజరై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించగా సోమవారం రాత్రి ముగిస్తున్నట్టు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా కబడ్డీ ప్రథమ స్థానం చెక్కపల్లి, ద్వితీయ స్థానం నూకలమర్రి, వాలీ బల్ ప్రథమ స్థానం నూకల మర్రి, ద్వితీయ స్థానం మర్రిపల్లి గ్రామాలు గెలుపొందగా ఇట్టి జట్ల కు వేములవాడ డి ఎస్పీ నాగేంద్ర చారీ చేతుల మీదుగా ట్రోఫీ లు ప్రదానం చేయటం జరిగింది ఇట్టి జట్లు త్వరలో జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయి. అనంతరం డి ఎస్పీ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, అదే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, మాధకద్రవ్యాల వలన కలుగు అనార్థలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ - 2024 లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో ఈక్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది అని ,యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యం గా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమం కు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ,కానిస్టేబుల్ రాజశేఖర్,శంకర్, విజయ్ సారధి, గ్రామ ప్రజలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న ముస్లిం ఖబ్రస్తాన్ పహరి గోడ....!






**- గేటు కనపడకుండా దుకాణాలు**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మే - 28 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో శ్రీ రాజేశ్వర స్వామి కళ్యాణ కట్టకు ఆనుకోని ఉన్న ముస్లిం ఖబ్రస్తాన్ పహరి గోడ శిథిలావస్థ కు చేరుకుంది ఈ గోడకు ఆనుకొని ఉన్న దుకాణాల చే దేవస్థానం కు వచ్చే యాత్రికులకు వాహనాలకు రాకపోకలు ఇబ్బంది కలుగుతుంది దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకూడదు రోడ్ల వెడల్పు కొరకు గోడ శిథిలావస్థ దృష్టిలో పెట్టుకొని ఈ దుకాణాలను గతం లో మున్సిపల్ కమిషనర్ అధికారులు తొలగించారు ముస్లిం సోదరులు గోడ నిర్మాణం కు సిద్ధమైనారు అంతలోనే మళ్ళీ గోడ గేటు కనపడకుండా పందిళ్ళ దుకాణాలు మొదలయ్యాయి ఈ వర్ష కాలం లో గోడ కూలీ పోతే ఎవరు బాధ్యత వహించుతారు దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ దుకాణాలను తొలగించాలని కోరుతున్నారు

# హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్..





**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, మే - 28 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో హనుమాన్ పెద్ద జయంతిని పునస్కరించుకొని హనుమాన్ సేవ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ నగరేశ్వర స్వామి వారి దేవాలయం నుండీ నిర్వహించిన శ్రీ హనుమాన్ శోభ యాత్ర లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ నాయకులు సంఘ స్వామి యాదవ్,చిలుక రమేష్,కనికరపు రాకేష్,నామాల లక్ష్మీరాజు, పుల్కం రాజు,దాడి మల్లేశం, మరియు హనుమాన్ భక్తులు తదితరులు ఉన్నారు.

## ఎరువు, పురుగుమందు దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయశాఖ అధికారులు





**పెద్దపల్లి రూరల్ మే 28 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం లోని బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి విత్తనాలు ఎరువులు పురుగు మందుల దుకాణాలను డిఏఓ పెద్దపల్లి ఆది రెడ్డి మండల వ్యవసాయ అధికారి శ్రీమతికి అలివేణి ఎస్సై బసంత్ నగర్ శ్రీమతి శివాని గారు కలసి సంయుక్త తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా విత్తనాల డీలర్లు ఒక రైతుకు నాణ్యమైన విత్తనాన్నే విక్రయించాలని రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే వాటికి రసీదులు ఇవ్వాలని విత్తన నిల్వ రిజిస్టర్లను సరిగ్గా నిర్వహించాలని మరియు స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రతి విత్తనాలకు వ్యవసాయ శాఖ జారీ చేసిన వివరాలతో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రైతులు రసీదులు పొందాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీలలో వసంత నగర్ పోలీసులు పాల్గొన్నారు.

## సెమ్స్ ఓలంపియాడ్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన కృష్ణవేణీ విద్యార్థులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 28 అక్షరం న్యూస్ :** భారత రత్న, మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం ఆశయ సాధన మేరకు విద్యార్థులలో ఉన్న టాలెంట్ ను గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందించడమే లక్ష్యం గా గత నాలుగు సంవత్సరాలనుండి జాతీయ స్థాయి లో హైదరాబాద్ కు చెందిన సెమ్స్ ఒలింపియాడ్ సంస్థ ఒలింపియాడ్ పరీక్షలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందించడం జరుగుతుంది.. అదే విధంగా గత విద్యా సంవత్సరం(2023-24) జనవరి లో జరిగిన సెమ్స్ ఒలింపియాడ్ పరీక్షల లో స్థానిక కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించడం అభినందనీయం అని పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ ఫలితాలలో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన పులి.రేవర్షిణి, రెండవ ర్యాంకు సాధించిన కొలిపాక.కృష్ణ మనోహర్, మూడవ ర్యాంకు సాధించిన ఆకుల.రీతిక, ఎనిమిదవ ర్యాంకు సాధించిన మిట్ట.సాయి వర్షిత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## భావి తరాలకు భద్రత నెలసరి పరిశుభ్రత

**- డిఆర్డీ శ్రీధర్**




**కరీంనగర్/సైదాపూర్,మే28(అక్షరం న్యూస్):** భావి తరాలకు భద్రత నెలసరి పరిశుభ్రత.డిఆర్డీ శ్రీధర్ అన్నారు.యూనిసెఫ్ ఆధ్వర్యంలో మండలంలోని రాయికల్ తండా గ్రామంలో రుతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిర్డీఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి లు హాజరై మాట్లాడారు.మహిళలు,కిశోర బాలికలు ఋతుస్రావ సమయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని,తద్వారా గైనక్ ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని,ఏమైనా సమస్యలు ఉంటే హెల్త్,అంగన్ వాడి సిబ్బంది ద్వారా సలహాలు తీసుకోవాలని కోరారు.రాయికల్ తండా మహిళలు సంప్రదాయ దుస్తులతో,నృత్యాలతో అధికారులకు స్వాగతం పలికారు.కిశోర బాలికలను సన్మానించారు.అంతకు ముందు డిఆర్డీఓ శ్రీధర్ దుద్దేనపల్లి గ్రామంలో విజేత గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో మహిళ శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించారు.ప్రభుత్వం మహిళలకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు ఏకరూప యూనిఫామ్స్ బాధ్యతలు అప్ప జెప్పిందని,అందుకు గాను దుద్దేనపల్లి లో స్వశక్తి సంఘాల మహిళలు కుట్టు కేంద్రాన్ని ఏర్పాటు చేసి యూనిఫామ్స్ కుట్టు తున్నారని డిఆర్డీఓ శ్రీధర్ అన్నారు.ఇక్కడ జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ చందు,ఎంపిడిఓ యాదగిరి, సీడీపీఓ తిరుమల,డాక్టర్ సౌమ్య,డీపీఎం లు రవీందర్,ప్రవీణ్,యూనిసేఫ్ సమన్వయ కర్త కిషన్ స్వామి,ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి,ఎస్బియమ్ రమేష్,వేణు,రాయికల్ గ్రామ తండా ప్రత్యేక అధికారి విజేందర్ రావ్,సూపర్ వైజర్లు స్వరూప,జ్యోతి,పంచాయితి కార్యదర్శులు విష్ణు,సుష్మ,సీసీ లు రమేష్,పర్శరాములు జమున,రాజేశ్వరి,యూనిసేఫ్ ఫెసిలిటేటర్ రవీందర్,వివోఏ లు,హైమావతి,సునీత,వాణి,సువర్ణ,నిర్మల,మహిళలు,పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు

**- జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -28 అక్షరం న్యూస్:** జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపల్లి విత్తన ధ్రువీకరణ అధికారి మంథని పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి-3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులు పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు యం శ్రీనాధ్ 7288894148, కరీంనగర్ విత్తన ధ్రువీకరణ అధికారి యం కిషోర్ కుమార్ 7288879669, మంథని అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ పి. మల్లయ్య 9440461918 ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును, నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాదయాత్ర చేస్తున్న స్వాములకు సపర్యలు



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), మే 28, అక్షరం న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా అడవి శ్రీరాంపూర్ నుంచి కొండగట్టు ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రానికి పాదయాత్ర చేస్తూ సుల్తానాబాద్ పట్టణానికి చేరుకున్న భక్తులకు సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ స్వాములకు స్వాగతం పలికి వారికి ప్రయాణ అవసర సామాగ్రి దాతల సహకారంతో అందచేసారు. బుధవారం నుంచి మూడు రోజుల పాటు సుల్తానాబాద్ శివారులో యశోద నరహరి ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న పల్ల మహేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన శిబిరంలో హనుమాన్ మాల ధారణ స్వాములు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విన్న వించుకున్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మ రాజ్ కుమార్, మహమ్మద్ రఫీక్, జూపాక కుమార స్వామి, మల్లేశం, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రుతు స్రావ పరిశుభ్రత పాటించాలి





**- రుతు కాలపు సవాళ్లు అదిగమించాలి...**
**- డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష...**

**మహబూబాబాద్ /గార్ల /మే 28/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎంహెచ్ఓ మరియు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అంబరీష ఆద్వర్యములో అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరియు పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధి లో రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవము పైన 15 నుండి 49 సంవత్సరాల లోపు స్త్రీలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. రుతుస్రావ పరిశుభ్రత దినాన్ని పాటించడం వల్ల వ్యక్తులు వారి రుతు కాలానికి సంబంధించిన సవాళ్లను అధిగమించడంలో సహాయపడవచ్చునని తెలిపారు.ప్రతి సంవత్సరం మే 28న, రుతుస్రావ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, రుతుక్రమ ఉత్పత్తుల యొక్క సముచిత వినియోగం మరియు రుతుస్రావంలో ఉన్న స్త్రీలను అపోహలకు గురిచేసే మరియు ఆరోగ్య సమస్యలకు దారితీసే పరిస్థితుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. రుతు స్రావ పరిశుభ్రత అనేది స్త్రీలు, కౌమార దశలోని బాలికలకు మరియు రుతుక్రమం వచ్చే వ్యక్తుల గౌరవానికి ప్రతీక. దురదృష్టవశాత్తూ, సామాజిక కట్టుబాట్లు, అపోహలు మరియు సరైన రుతుస్రావ పరిశుభ్రత జ్ఞానం అందుబాటులో లేకపోవడం వల్ల, భారతదేశంలో చాలా మంది వారి రుతుక్రమ సమయంలో సవాళ్లను ఎదురుకుంటున్నారని, ఇది ఆరోగ్య ప్రమాదాలకు దారి తీస్తుందని తెలియచేశారు. రుతుస్రావం మరియు లైంగిక ఆరోగ్య సమస్యలు మరియు అవి ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై అవగాహన పెంచడం రుతు పరిశుభ్రత దినోత్సవం యొక్క ఉద్దేశ్యం అని, పీరియడ్ పరిశుభ్రతను సరైన పద్దతిని అవలింభించాలని అన్నారు.జననేంద్రియ ప్రాంతాన్ని సరిగ్గా శుబ్ర పర్చుకోవాలని,4 గంటల కంటే ఎక్కువ సమయం ప్యాడ్ ని ఉపయోగించవద్దని, సువాసన గల ఉత్పత్తులను ఉపయోగించవద్దని వాడిన శానిటరీ ప్యాడు లను సరైన రీతిలో పారవేయడం చేయాలన్నారు. ప్యాడ్ లను ఉపయోగించకుండా ఇంటిలోని బట్టలను వాడినప్పుడు వాటిని పరిశుభ్రంగా ఉతికి ఎండలో ఆరవేసుకోవాలని అన్నారు.ఒకవేళ అపరిశుభ్రమైన బట్టలను వాడినప్పుడు మూత్రకోశ సంబందవ్యాధులు, ఫంగల్ ఇన్ఫెక్షన్ రావచ్చునని అన్నారు.రుతుక్రమ సమయంలో సరైన పోషక ఆహారం తీసుకోవడమే కాకుండా సరైన విశ్రాంతి తీసుకోవడం కూడా ఎంతో ముఖ్యమని, కొంత మంది స్త్రీలలో రుతుక్రమ సమయం లో



తీవ్రమైన కానీ, స్వల్పా అనారోగ్య సమస్యలు ఎదురైన, మరియు 5 రోజులకు మించి రుతుస్రావం జరిగిన దగ్గరలోని ఆరోగ్య కేంద్రం లో గాని స్త్రీ వైద్య నిపుణులను గాని సంప్రదించాలని అన్నారు.కౌమార దశలోని బాలికలకు పాఠశాలలోని ఉపాధ్యాయనీయులు రుతుక్రమ పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలని, స్వచ్ఛంద సంస్థలు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల వారు తయారు చేసే సానిటరీ ప్యాడ్స్ ని కూడా ఉపయోగించవచ్చునని తెలిపారు.

# నూతన చట్టాలపై అవగాహన, పరిజ్ఞానం పెంచుకోవాలి






**- నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ...**
**- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**

**మహబూబాబాద్ /గార్ల /మే 28/అక్షరం న్యూస్:** జూలై 1 నుండి అమలయ్యే నూతన చట్టాల గురించి మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,కానిస్టేబుల్ నుండి ఉన్నత అధికారుల వరకు విడతలవారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశంలో నేర న్యాయ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు తీసుకోనున్న చర్యలలో భాగంగా,కొత్తగా రూపొందించిన మూడు చట్టాలు - భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్ ), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి ఎన్ ఎస్ ఎస్ ), భారతీయ సాక్ష్యా అధినియం (బి ఎస్ ఏ )-2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి అన్నారు. మూడు చట్టాలు రానున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయ డంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారని అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలు దొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సూచించారు.ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష వేయడం పాటు బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి పెడతాయి. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా అందరికీ న్యాయం అందించడం పై దృష్టి సారించనున్నాయి. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21, 2023న పార్లమెంట్ ఆమోదం లభించింది. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25, 2023న సమ్మతిని ఇవ్వడం జరిగింది. బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ మరియు విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని చెప్పుకొచ్చారు. క్రిమినల్ చట్టాలు మారుతున్న కాలానికి, అవసరాలకు అనుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను మరియు కొత్త మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం మరియు చుట్టూ జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ గారు క్లుప్తంగా వివరించారు. వాటిని ఎలా గ్రహించాలనే దానిపై పోలీసు శాఖకు చెందిన డిఎస్పీ నుండి కానిస్టేబుల్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఇట్టి శిక్షణ గంద్రతి మోహన్ డిఎస్పీ ఫంక్షన్ వర్టికల్స్ గారి నేత్రత్వంలో సీఐ డి.సి.ఆర్.బి సత్యనారాయణ ఉపేందర్ సీఐ డోర్నకల్, ఎస్.ఐ రమాదేవి గార్లు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీస్ చేతన్ పండరే, టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, సీఐ దేవేందర్ పాల్గొన్నారు.

# నూతన చట్టాల అమలుకు పోలీస్ శాఖనే కీలకం






**- కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొస్తున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాలు....**
**- కొత్త క్రిమినల్ చట్టాలపై జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రారంభమైన శిక్షణా తరగతులు....**
**- క్రమశిక్షణతో అధికారులు, సిబ్బంది ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి....**
**- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో శిక్షణా తరగతులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.28 /అక్షరం న్యూస్:** దేశంలో నేర, న్యాయ వ్యవస్థలో పూర్తిగా మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించబడిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం-2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 01, 2024 నుండి అమలులోకి రానున్నాయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది కొరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉమెన్స్ కళాశాల నందు ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని, హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి (ఐపిసి)-1860 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, (సీఆర్ పిసి)-1973 మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్-1872 లను రీప్లేస్



చేయనున్నాయని వివరించారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం మరియు వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని పేర్కొన్నారు.

**కొత్త చట్టాలు భాధితులకు న్యాయం అందించడం పై కేంద్రీకృతం**

ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష పడేవిదంగా చేయడం, బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి సారిస్తాయని తెలిపారు. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'భాధితులకు న్యాయం అందించడం' పై కేంద్రీకృతం చేయబడ్డాయని తెలిపారు. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21,2023న పార్లమెంట్ ఆమోదం లభించిందని తెలియజేసారు. అలాగే దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25,2023న సమ్మతిని ఇవ్వడం జరిగిందన్నారు. బాధితుల హక్కులను పరిరక్షించడం, నేరాల విచారణ మరియు విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని, క్రిమినల్ చట్టాలు కాలానుగుణంగా నవీకరించబడ్డాయని , క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం మరియు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ క్లుప్తంగా వివరించారు. తాజా మరియు సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడంలో పోలీస్ శాఖ పాత్ర చాలా కీలకమని అన్నారు. కొత్త చట్టాలలో పేర్కొన్న శిక్షలు, నిబంధనల పట్ల జిల్లా పోలీస్ శాఖలో పనిచేసిన అధికారులు మరియు సిబ్బంది అందరికీ ఈ చట్టాల పట్ల శిక్షణ పొందిన అధికారులతో జిల్లా వ్యాప్తంగా దశల వారీగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. క్రమశిక్షణతో ఈ శిక్షణా తరగతులను పూర్తిచేసుకుని చట్టాల పైన పూర్తి అవగాహన కలిగియుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, 1టౌన్ సీఐ కరుణాకర్, 2టౌన్ సీఐ రమేష్, 3టౌన్ సీఐ శివ ప్రసాద్, ఎస్సైలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609